

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
సోమవారం 29 సెప్టెంబర్ 2025
పేజీలు - 08


# పోటెత్తిన... కుందూ ప్రవాహం



## తరలిపోతున్న వరద జలాలు..
## ఎగువ ప్రాంతాలలో వర్షాలు..

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఈఏడాదిలో కుందూ నది వరద నీటి ప్రవాహం ఎడతెరిపి లేకుండా ఉంది ఇక్కడ వర్షాలు లేనప్పటికీ ఎగువ ప్రాంతాలైన నంద్యాల ఆపైతట్టు కర్నూలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలకు కుందూకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది ఆదివారం జిల్లా సరిహద్దులోని రాజోలు ఆనకట్ట నుండి26811వేల ఈ క్యూసెక్కుల వరద నీటి ప్రవాహం ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు వరద జలాలు దిగుకు తరలిపోతున్నాయి తప్ప ఇక్కడ ఆ నీటిని నిల్వ ఉంచుకునేందుకు రాజోలి జలాశయం నిర్మాణం జరగలేదని రైతులు వాపోతున్నారు కెసి ఆయకట్టు పరిధిలో రెండు కార్ల పంటలతో సస్యశ్యామలం కావాలంటే రాజోలి రిజర్వాయర్ నిర్మాణం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు జలాశయం నిర్మాణం టెండర్ల ప్రక్రియ తోనే

# మందుల్లో మోసం!



కడప - మేజర్‌న్యూస్

కేంద్ర ప్రభుత్వం దసరా కానుకగా ప్రజలపై జీఎస్టీ భారాన్ని తగ్గించింది. ఈనెల 22 నుంచి కొత్త శ్లాబులను అమల్లోకి తెచ్చింది. ముఖ్యంగా నిత్యావసరాలు, వాహనాలు, ఎలక్ట్రికల్ వస్తువులు, గృహోపకరణాలతోపాటు, ప్రజారోగ్యం దృష్ట్యా పలు మందులపైనా జీఎస్టీని కుదించింది. అయితే ప్రతి ఇంట్లో ఉపయోగించే మందులపైన ప్రజల్లో అవగాహన లోపం వ్యాపారులకు వరంగా మారింది. జీఎస్టీ అమలులోకి వచ్చిన తేదీకి ముందే మందులు రిటైల్ షాపులకు చేరాయి. దీంతో జీఎస్టీ తగ్గింపు సాధ్యపడే పరిస్థితి లేదని వ్యాపారులు తిరకాసు పెడుతున్నారు. మరోవైపు కేంద్రం పాత రేట్లతో పనిలేదు.. జీఎస్టీ తగ్గింపు నాటి నుంచే అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. అయితే అది అమలుకావడం లేదు. దీంతో మందుల్లో మతలబుతో జనానికి ఎటువంటి ఊరట లభించడం లేదు. యధావిధిగా దోపిడీ కొనసాగుతోంది. దీని గురించి పట్టించుకునే తీరికా..ఓపికా డ్రగ్ కంట్రోల్ అధికారులకు లేదు. ఫలితంగా ప్రజలపై భారం తగ్గడం లేదు.

- మెడికల్ దుకాణాల్లో అమలుకాని కొత్త జీఎస్టీ
- పాత ఎమ్మార్పీలతోనే యథేశ్చగా అమ్మకాలు
- జీఎస్టీ అమలు చేయకుండా డిస్కౌంట్స్ పేరుతో వ్యాపారుల బురడీ
- కొనుగోలుదారుల్లో అవగాహన లోపం
- ప్రజలు భారీగా నష్టపోతున్నా స్పందించని అధికారులు
- ప్రైవేటు ఆసుపత్రుల్లో మరింత దోపిడీ

**గతంలో** మందుల షాపుల వ్యాపారం అంతంతమాత్రంగానే ఉండేది. కొవిడ్ సమయం నుంచి దశమారింది. ఒక్కసారిగా మందుల వాడకం అధికమైంది. పనిలోపనిగా సాధారణ జ్వరం బిళ్ల నుంచి సూది మందు వరకు రేట్లు అమాంతం పెరిగాయి. దీంతో వ్యాపారం మరింత ఊపందుకుంది. ఆ తర్వాత జిల్లాలో మెడికల్ షాపుల సంఖ్య రెట్టింపు అయింది. ప్రస్తుతం జిల్లాలో హెూల్‌సేల్, రిటైల్ దుకాణాలు కలిపి 1200 నుంచి 1500 వరకు నడుస్తున్నట్లు మిగతా 2పేజీలో

# ప్రజల సంక్షేమమే ధ్యేయం

## టెక్నాలజీ అంటే చంద్రబాబు విజన్
## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..

కమలాపురం, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన టెక్నాలజీ ఆధారిత పాలన పటిష్టంగా అమలవుతోందని స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీలో కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, కమలాపురం మండల పరిధిలోని పెద్దచెప్పులి గ్రామంలో జరిగిన .. వార్త 2వ పేజీలో






స్మార్ట్ ఈ-రేషన్ కార్డు పంపిణీ 3లో



బద్వేలులో వనవిహారిదేవి అలంకారంలో తోట ఉత్సవం నందు భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి



ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో బాలత్రిపుర సుందరీ దేవి అలంకారం



దువ్వూరులో శ్రీ మీనాక్షి దేవి అలంకారంలో వాసవి మాత



వేంపల్లె అమ్మవారిశాలలో శ్రీ పార్వతీ దేవి అలంకారం

## ద్యోగులకు ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఎన్జీఓస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ నగరంలో ఆదివారం సర్వ సభ్య సమావేశం అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ముఖ్య అతిథిలుగా ఏపీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి పి.నిత్య పూజయ్య పాల్గొన్నారు.సొసైటీ అధ్యక్షులు కొండారెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశానని చెప్పారు. జమా ఖర్చుల వివరాలను సంఘ సభ్యులకు తెలిపారు. సొసైటీ కి అందరూ సహకరించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ డైరెక్టర్స్ అందరూ సహకరించాలని అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.స్థలం రాని మిగిలిన 200 మంది సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులుఆలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణల సహకారంతో ఖచ్చితంగా స్థలం సాధిస్తామన్నారు.దాదాపు 2000 సభ్యులు స్థలాలు రాలేదని వారికోసం 300 ఎకరాల భూమి చూశామని.రాష్ట్ర సంఘం ద్వారా ప్రభుత్వానికి ప్రపోజల్ పంపామని, అందరికి ఇంటి స్థలాలు ఇప్పించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పాలక వర్గ డైరెక్టర్స్ పి. శ్రీనివాసులు, వెంకటరెడ్డి, చిన్నయ్య, బాల మురళి,రాఘవరెడ్డి, నరసింహ, సుబ్బారెడ్డి,శివశంకరయ్య, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, సహ అధ్యక్షులు తిమ్మారెడ్డి,జిల్లా నాయకులు బాల పుల్లయ్య,పొలిరెడ్డి సిద్దయ్య, రాజశేఖర్, పద్మనాభారావు,లక్ష్మీదేవి, సుహాసిని, నాగార్జున,తాలూకా అధ్యక్షకార్యదర్శులు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్.మునెయ్య పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డు పంపిణీకి హాజరవ్వండి

### మండల టి.డి.పి. అధ్యక్షుడు ఎస్.పి.జి.ఆర్.



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: కమలాపురం శాసనసభ్యులు పి. కృష్ణ చైతన్య రెడ్డి సోమవారం ఉదయం 9 గంటలకు మండలంలోని చీమల పెంట గ్రామంలో స్మార్ట్ కార్డ్ పంపిణీలో పాల్గొంటున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎస్‌పిజిఆర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన బిజెపి కార్యకర్తలు కార్యక్రమానికి హాజరై సభను జయప్రదం చేయవలసిందిగా ఆయన పేర్కొన్నారు.

## రూ.200 కోట్లు గ్రాస్‌లో OG

### కడప లో విజయోత్సవ సంబరాలు
### అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు పండ్రా రంజిత్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



**కడప - మేజర్‌న్యూస్:** కడపలో OG సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు పండ్రా రంజిత్ ఆధ్వర్యంలో OG సంబరాలు జరుగుతున్నాయి. కడప నగరంలో పవర్ స్టార్ అభిమానులు తగ్గేదే లేదంటున్నారు. OG రిలీజ్ నుంచి ప్రతి రోజు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. సినిమా సూపర్ డూపర్ హిట్ సందర్భంగా కడప నగరంలోని పలు థియేటర్లలో పనిచేస్తున్న కార్మికులకు పండ్రా రంజిత్, గోగు లక్ష్మీభరత్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా OG బ్లాక్ బస్టర్ అయ్యిందని, సినీ చరిత్ర లో తిరుగులేని స్టార్ పవర్ స్టార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు చేతుల మీదుగా జీవి రమణ, ప్రముఖ బిల్డర్ గురుశేఖర్, తుంగా రమణ, ప్రముఖ జర్నలిస్ట్ ఉప్పు శ్రీకాంత్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ నరసింహ, రమేష్ థియేటర్ ఓనర్ సుబ్బయ్య, విశ్వనాధ్ రెడ్డి అప్సర థియేటర్ ఓనర్ రాము, జనసేన, పవన్ కళ్యాణ్ అభిమానులు నాగరాజు, శేషు, బాలు నాయక్, సుధీర్ నాయక్, రవి, సిద్దార్థ్, తేజ, అబ్బన్న గారి రాజగోపాల్, పలువురు అభిమానులు, థియేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మందుల్లో మోసం!

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. అయితే మందుల్లో లాభాలకు అలవాటుపడిన వ్యాపారుల్లో పోటీతత్వం పెరిగింది. ఫలితంగా కడప, ప్రొద్దుటూరు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హెూల్‌సేల్ దుకాణాలు వెలిశాయి. పులివెందుల, మైదుకూరు, బద్వేల్, జమ్మలమడుగు వంటి నియోజక వర్గ కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లోను మెడికల్ షాపుల సంఖ్య అధికంగా ఉంది. ఇక ఆర్ఎంపీ మొదలు అన్ని ఆసుపత్రులు, డాక్టర్లు వారికి అనుబంధంగా మెడికల్ దుకాణాలను కొనసాగిస్తున్నారు. పోటీ పేరుతో పలురకాల మెడిసిన్స్‌పై 5శాతం నుంచి 15శాతం వరకు డిస్కౌంట్లు ప్రకటించి అమ్మకాలు చేస్తున్నారు. తాజాగా కేంద్రప్రభుత్వం ఇప్పటి వరకు మెడిసిన్‌పై 12శాతం ఉన్న జీఎస్టీని 5శాతానికి తగ్గించింది. అది ఈనెల 22 నుంచి అమలులోకి వచ్చింది. అయితే వ్యాపారులు మాత్రం ధరలు తగ్గించడం లేదు. ప్రజల్లో అవగాహన లేకపోవడం వ్యాపారులకు మరింత కలిసివచ్చింది. యాధావిధిగా దోపిడీ కొనసాగుతోంది. మందులపై తగ్గిన జీఎస్టీపై పలువురు వ్యాపారులను ప్రశ్నిస్తుండగా, జీఎస్టీ ఈనెల 22 నుంచి మాత్రమే అమలులోకి వచ్చిందని వెల్లడిస్తున్నారు. అప్పటికే మందులపై ధరలు, బ్యాచ్ నంబర్లు ముద్రించారంటున్నారు. ఒక్కో రకం మందుపై ఏడాదిన్నర వరకు గడువు ఉంటుందని, ఇప్పటికి ఇప్పుడు మార్చడం వీలు కాదని చెబుతున్నారు. గతంలో మెడికల్ దుకాణాల వారు రూ.5 వేలకు మందులు కొనుగోలు చేస్తే రూ.250 నుంచి రూ.600 వరకు జీఎస్టీ ఉండేది. ప్రస్తుతం పూర్తిగా మినహాయించిన నేపథ్యంలో కొంతమేర తగ్గించాల్సి ఉంది. కానీ ఆ ప్రయోజనం ప్రజలకు అందడం లేదు. గ్లూకోమీటర్, టెస్ట్‌స్ట్రిప్‌లు, థర్మామీటర్లు, డయాగ్నోస్టిక్ కెమికల్స్, కిట్లు, ఇతర మందులపై జీఎస్టీ 18/12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించినా ఆచరణలో అమలుచేయడం లేదు.

### ప్రైవేటు ఆసుపత్రుల బరితెగింపు..

ఇక, ప్రైవేటు ఆసుపత్రుల్లో అనుసంధానంగా నడుస్తున్న మెడికల్ షాపుల్లో ఎమ్మార్పీనే అమలు చేస్తున్నారు. బయట రిటైల్ మెడికల్ షాపుల్లో 10 నుంచి 20శాతం డిస్కౌంట్ ఇస్తుండగా, ఆసుపత్రుల్లో ఉండే షాపుల్లో అడ్డగోలుగా



అందినకాడికి దోచేస్తున్నారు. ఆసుపత్రుల్లో షాపులకు జీఎస్టీ వర్తించదంటూ తేల్చిచెప్పి ముద్రించిన ధరలకే మందులు అమ్ముతూ కోట్లు దండుకుంటున్నారు. ఆసుపత్రుల్లో మెడికల్ షాపుల వ్యవహారం పరిశీలిస్తే మందుల తయారీ కంపెనీల ప్రతినిధులు డాక్టర్ల దగ్గరకు వెళ్లి తమ ఉత్పత్తుల గురించి ప్రచారం చేయడం సాధారణమైపోయింది. ఆయా మందుల వినియోగాన్ని బట్టి వారికిచ్చే వాటాలు ఆధారపడి ఉంటాయి. కాగా తయారీ సమయంలో ఒక మందు తయారీకి రూ.5 ఖర్చు అయితే, కొనుగోలుదారుడు వద్దకు వచ్చేసరికి దాని ధర రూ.150కి చేరుతోంది. వాస్తవానికి ప్రిస్క్రిప్షన్‌లో మందు పేరు స్పష్టంగా రాయాలనే నిబంధనను వైద్యులు తుంగలో తొక్కేశారు. మరోవైపు యాంటిబయాటిక్స్ వినియోగం తగ్గించాలని చెబుతున్నా, మెడికల్ షాపుల్లో మాత్రం రోగం మందుతోపాటు యాంటిబయాటిక్ వాడాల్సిందే అంటూ అంటగట్టేస్తున్నారు. అదేవిధంగా మెడికల్ షాపుల్లో కొనుగోలు చేసిన మందులకు బిల్లు ఇవ్వడం లేదు. దీంతో జీఎస్టీ ఎంత వర్తిసుంది అనే విషయంలో ప్రజల్లో అవగాహన లేకుండా పోతోంది. బిల్లు ఇవ్వకపోవడంపై వాణిజ్య పన్నుల శాఖ పట్టించుకున్న దాఖలాలు కూడా లేవు. దీంతో మెడికల్ షాపుల దోపిడీ మరింత పెరిగింది. మందులపై జీఎస్టీ తగ్గిందన్న విషయాన్ని వ్యాపారులు బోర్డుల ద్వారా అవగాహన కల్పించడం లేదు. ఇప్పటికైనా మెడికల్ షాపుల్లో అమలు కాని తగ్గింపు జీఎస్టీపై అటు డ్రగ్ కంట్రోల్ అధికారులు, వాణిజ్యపన్నుల శాఖ అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకుంటే ఈ బహిరంగ దోపిడీ ఆగదు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో అంకాలమ్మ అమ్మవారు




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణంలో అంకాలమ్మ దేవి ఆలయంలో ఏడవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆస్వియుజ శుద్ధ షష్టి ఏడవ రోజు ఉదయాస్తమాన అంకాలమ్మ తల్లికి విశేష పూజలు, పట్టు వస్త్రాలంకరణ, ధూప దీప నైవేద్యాలు, మహా మంగళహారతి అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు ఏడవ రోజు అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం అన్నపూర్ణాదేవి అలంకారంలో అంకాలమ్మ దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందడం జరిగిందన్నారు. ప్రతిరోజు అమ్మవారు వివిధ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని, జరగనున్న ఉత్సవాల రోజుల్లో భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోటెత్తిన కుందూ ప్రవాహం

(మొదటి పేజీ తరువాయి)



నిలిచిపోతుంది రిజర్వాయర్ నిర్మాణం కోసం భూసేకరణ జరిగి ఏండ్లు గడుస్తున్న నిర్వా సితులు భూములు కోల్పోతున్న రైతులకు ఇంతవరకు నష్టపరి హారం చెల్లించలేదు రాజోలి జలాశయం సాధన కోసం రైతు సంఘాలు కృషి చేస్తున్నాయి రాష్ట్ర ప్రభుత్వం రాజోలి రిజ ర్వాయర్ నిర్మాణం కోసం పాటుపడాలని ఈ ప్రాంత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు ఈ వరదల వల్లమళ్లీ పుణ్యక్షేత్రమైన వెల్లాల సమీపంలోని కుందూనదిపై నిర్మించిన పాత వంతెన వరద నీటితో మునిగిపోయింది ఇక్కడ రాకపోకలు నిలిపివేశారు కొత్త వంతెన మీదుగా బైపాస్ రోడ్ లో ఆర్టీసీ బస్సులు వాహనాలు తిరుగుతున్నాయి నంద్యాల జిల్లా ప్రాంతంలోని నిప్పుల వాగు,గాలేరు,వక్కిలేరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి ఆ వరద నీరంతాకుందూ నదిలో ప్రవహించడం వల్ల వరద ప్రవాహం ఎక్కువగా కనిపిస్తోంది నది ఇరువైపులా ఉన్న గట్టు వరకు ప్రవాహం కొనసాగుతోంది కుందూనది వరదల వల్ల రాజుపాళెం మండలం పై భాగం ఉన్న పెద్ద ముడియంమండలంలోని బలపనూరునెమళ్ళదిన్న గరశలూరు చిన్నమడియం తదితర గ్రామాల్లో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతున్నాయి

## ప్రజల సంక్షేమమే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)



కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు, గ్రామం లోకి వచ్చిన ఎమ్మెల్యే చెప్పలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆర్యవైశ్యుల ఆహ్వానం మేరకు దుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు, గ్రామంలోని వృద్ధుల ఇంటికి వెళ్లి రేషన్ పంపిణీ చేశారు, అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా మలచే క్రమంలో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రారంభించారని, ఈ స్మార్ట్ కార్డులు లబ్ధిదారులకు నేరుగా అర్హత కలిగిన పథకాలు అందేలా చేయడమే కాకుండా, అక్రమాలపై కఠిన నియంత్రణ విధిస్తున్నాయని అన్నారు, చంద్రబాబు టెక్నాలజీ విజన్ ద్వారా ప్రజలకు మేలు జరుగుతోంది, సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు కొనసాగుతాయి అని పేర్కొన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేస్తున్నారని ప్రజలకు చెప్పనివి కూడా అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కింది అన్నారు, త్వరలో మరింతమంది లబ్ధిదారులకు కొత్త పెన్షన్ కూడా పంపిణీ చేస్తామన్నారు, దేశ చరిత్రలోనే 4000 రూపాయలు పెన్షన్ ఇచ్చే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు, పెద్దచెప్పలి గ్రామంలో రైతులకు ప్రజల అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామని అన్నారు, మన ప్రభుత్వంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలన్నారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివరాంరెడ్డి ఆర్ఐ నజీర్ భాష, ఇన్చార్జి సర్పంచ్ రుక్మిణమ్మ, రాఘవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, దివాకర్ రెడ్డి జంపాల నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు సచివాలయ సిబ్బంది వెంకటసుబ్బారెడ్డి(చిన్ని) రామ్మోహన్ రెడ్డి తోట వెంకటేశ్వర్లు సుధాకర్ కంకర సుబ్బారెడ్డి, దివాకర్ రెడ్డి, ఖాదర్ భాష, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా డిజిటల్ బుక్ ప్రతి కార్యకర్తకు రక్షగా నిలుస్తుంది

### వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందులలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పడే కష్టాలను బాధలను ఈ డిజిటల్ బుక్‌లో పొందుపరచవచ్చునని, కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కూటమి ప్రభుత్వ నాయకులు అధికారులు పెట్టే ఇబ్బందులను ఈ డిజిటల్ బుక్‌లో పొందుపరిస్తే రేపు జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు ట్రాన్స్ఫర్ లేదా రిటైర్డ్ అయిన సరే వదిలే ప్రసక్తి లేకుండా న్యాయపరంగా శిక్షించే విధంగా జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవటానికి ఈ డిజిటల్ బుక్ ఎంతగానో దోహదపడుతుందని, కూటమి నాయకుల అన్యాయాలకు అక్రమాలకు గురైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త ఆవేదన ఈ డిజిటల్ బుక్ ద్వారా వైయస్ జగన్మోహన్ రెడ్డి కి చేరుతుందని ఇది జగనన్న మనకు ఇచ్చిన ఒక రక్ష అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీస్, కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ కౌన్సిలర్ రాజశేఖర్ ఓ రసూల్ వేముల, మండల వైసీపీ నాయకులు సాంబశివరెడ్డి, మరక కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, అంబకపల్లి వైసీపీ నాయకులు బాబు రెడ్డి, కో ఆప్షన్స్ చంద్రమౌళి, సమీముల్లా, శ్రీరాములు, చంద్రమౌళి, సోషల్ మీడియా వివేక్, ఆది, ఇతర వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ ఆర్యవైశ్యులు ఆహ్వానం మేరకు ఆదివారం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి లు హాజరుకాగా ముందుగా స్వాగతం పలికి అమ్మవారికి వేద పండితులచే విశేష పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించి అనంతరం ఆర్య వైశ్యులు వైయస్ మనోహర్ రెడ్డికి దృశ్యాలువ గజమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మహిళా విభాగ ఆర్యవైశ్యుల మహిళలతో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమాల విషయాలు వారితో ముచ్చటిస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళా విభాగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి సంఘం సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం

### నిరుపేద రమణమ్మకు 28,000 రూపాయల ఆర్థిక సహాయం

**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అప్పనపల్లిలో నివాసం ఉన్న నిరుపేద వాల్మీకి మహిళ రమణమ్మ అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ పోషణలో కష్టాలు ఎదుర్కొంటున్నారు, భర్తను కోల్పోయిన ఆమె దుస్థితిని తెలుసుకున్న వాల్మీకి సంఘ సభ్యులు మానవతా దృష్టితో ముందుకొచ్చారు, వాల్మీకి యువసేన కమలాపురం అధ్యక్షుడు హరి, ప్రొద్దుటూరు వాల్మీకి సంఘం వైస్ ప్రెసిడెంట్ చిన్నయ్య, లక్ష్మయ్య, జనరల్ సెక్రటరీ గోపాల్‌లు కలసి సంఘ సభ్యులందరితో కలిసి సహాయం కోసం నిధులు సేకరించారు, ఈ సందర్భంగా వారు కలిపి 28,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని రమణమ్మకు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని బాధితులకు చేయూతనివ్వడం మనందరి బాధ్యత అన్నారు..

# స్మార్ట్ ఈ-రేషన్ కార్డు పంపిణీ



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని 11వ డివిజన్ మృత్యుంజయ కుంట 89వ రేషన్ షాపులో స్మార్ట్ ఈ-రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా ఆదివారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం 11వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జి, ఎస్, శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహించబడింది, ఈ కార్యక్రమానికి కడప నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు పసుపులేటి గౌతం కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ ఈ-రేషన్ కార్డులు అందజేయడం జరిగింది. అనంతరం పసుపులేటి గౌతం కుమార్ మాట్లాడుతూ ఈ కార్డుల ద్వారా రేషన్ సరఫరాలో పారదర్శకత పెరగడమే కాకుండా, అక్రమాలకు తావు లేకుండా ప్రజలకు న్యాయమైన మోతాదులో నాణ్యమైన సరుకులు అందుతాయని పేర్కొన్నారు. 11వ డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఈ స్మార్ట్ కార్డ్ విధానం అమలుకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు, కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రజానుకూల చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు అన్నారు, అంతేకాకుండా రేషన్ షాపుల్లో ప్రభుత్వం అందించే సరుకులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు, ఇలాంటి ఈ స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులకు అందించడం వల్ల ఎక్కడ అవకతవకలు జరగకుండా కట్టడి చేయడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రరాజు, దూది రమణయ్య, బాలాజీ, రామకృష్ణ, విశ్వనాథ్, శంకరయ్య, ఆయు బ్, రామ్మోహన్, బాబు, సలీం, కరీం, గోగుల శివ, హరికృష్ణ రెడ్డి, నరేష్, ప్రభాకర్ రాజు, రేషన్‌షాప్ సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వారాహి దేవి అలంకారంలో జగన్మాత

### అమ్మవారి అలంకారాలను ఆస్వాదిస్తున్న భక్తజనం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ ఆలయాల్లో అమ్మవారి అలంకారాలను భక్తజనం భక్తి భావంతో ఆస్వాదిస్తుండగా, ఏడవ రోజు అమ్మవారు వారాహి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు సాంప్రదాయ పద్ధతులలో ఉదయాస్తమాన ఉభయదారులచే విశేష పూజల్లో గణపతి హోమం నవగ్రహ హోమాల అనంతరం సాయంకాల సమయాన వారాహి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించగా, అలంకరణను ఆస్వాదిస్తూ భక్తజనం పులకరించి తన్మయత్నం పొందారు. వారాహి రూపం ఇంచుమించు వరాహమూర్తిని పోలి ఉంటుందని, వారాహి అవతారంలో అమ్మవారు వరాహ ముఖంతో 8 చేతులతో అభయ వరద హస్తాలతో, శంఖము, పాశము, హలము వంటి ఆయుధాలతో, గుర్రము, సింహము, పాము మరియు దున్నపోతు వంటి వాహనాలతో అమ్మవారు సంచరించడం సాంప్రదాయమని ఆలయ అర్చకులు తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించారు.

## బీ.కాం. కంప్యూటర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు

**పెండ్లిమర్రి, వై.వి.యు. మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం క్యాం పస్ లోని పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో బీకాం కంప్యూటర్స్ కోర్సులో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ రెండో విడత ప్రవేశానికి ఈ నెల 29వ తేదీ చివరి రోజు అని విశ్వ విద్యాలయ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ టి లక్ష్మీ ప్రసాద్ వెల్లడించారు. ఈ కోర్సులో చేరడానికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత చాలన్నారు ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ అడ్మిషన్ మాడ్యూల్ ఫర్ డిగ్రీ కాలేజెస్ (ఓఎయండిసి) సైట్‌లో రిజిస్ట్రే షన్ చేసుకోవాలన్నారు. వెబ్ ఆప్షన్స్ 29.వ తేదీ నుంచి ఒకటో తేదీ వరకు ఉంటాయన్నారు. అందులో ప్రధాన ఆప్షన్‌గా వై.వి.యు.ను నమోదు చేయా లని సూచించారు. పరిశోధన, అకడమిక్‌లో అపారమైన అనుభవం గల అధ్యా పకులచే ప్రయోగ, పరిశీలనాత్మక విద్యా బోధన ఆధునిక విధానంలో ఉంటుం దన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అనుసరించి విద్యా బోధన, సెమి నార్లు, పండిత రచనల సమాహారం ద్వారా, వర్క్ షాపుల ద్వారా విస్తృత జ్ఞానం పొందే అవకాశం ఉంటుందన్నారు. క్యాంపస్ డ్రైవ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. 50 వేల పుస్తకాలతో గ్రంథాలయం విద్యార్థులకు అందుబాటులో ఉందన్నారు. బాలబాలికలకు వేర్వేరుగా వసతిగృహాలు ఉన్నాయని తెలిపారు.

# శ్రీ మృత్యుంజయ శివాలయం ఆలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకార మహోత్సవం

### చైర్మన్‌గా నాగేశ్వరరావు నాయుడు బాధ్యతలు
### కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని మృత్యుంజయ కుంటలో వెలసిన శ్రీ మృత్యుంజయ శివాలయం ఆలయ చైర్మన్‌గా పల్లెనేని నాగేశ్వర రావు నాయుడు ఆయనతో పాటు కమిటీ సభ్యులు చింతల వెంకట రమణ నాయుడు మరికొందరు కలిసి ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ ఆవరణంలో ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు, ఈ సందర్భంగా చైర్మన్ నాగేశ్వరరావు నాయుడు మాట్లాడుతూ పురాతనమైన మహిమగల శివాలయానికి చైర్మన్‌గా నన్ను చైర్మన్‌గా నియమించిన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవి రెడ్డి గార్లకు ధన్యవాదాలు తెలుపుతూ గుడి అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి పునర్నిర్మానానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు వెంకటరమణ నాయుడు మాట్లాడుతూ శివాలయం గుడి అభివృద్ధి చేయడంలో తనకు అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడికి, ఎమ్మెల్యే మాధవి రెడ్డికి రుణపడి ఉంటానని తెలిపారు, ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆలయ అభివృద్ధి నోచుకోలేదని అందుకే ఎన్నికలకు ముందే తాను గెలిస్తే ఆలయం అభివృద్ధి చేస్తానని మనసులో అనుకున్నాను కాబట్టి ఈరోజు ఈ ఆలయం అభివృద్ధి చేసేందుకు ఆ శివుడే తనకు ఈ అవకాశం ఇచ్చాడని ఆమె పేర్కొన్నారు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శివాలయం ఆలయం త్వరలోనే తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు, ఆలయం ఒక ఎకరా 17 సెంట్లు విస్తీర్ణం ఉండటం వలన అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంది అన్నారు, అనంతరం చైర్మన్ నాగేశ్వర రావు నాయుడు కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షునికి ఎమ్మెల్యేకు శాలువా కప్పి పూల బొకేతో అభినందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, పూజారులు, టిడిపి కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న హైదరాబాద్ ఏసిపి కిరణ్ కుమార్ టిడిపి నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠంలోని శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవములు సందర్భంగా జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారిని హైదరాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్, బ్రహ్మంగారిమఠం తెలుగు దేశం యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి దర్శించుకున్నారు. వీరికి శ్రీ ఈశ్వరి దేవి మఠం యాజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వారు శ్రీ ఈశ్వరి దేవి మఠం, మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర శివ కుమార స్వాముల వారిని దర్శించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఏసీపీ కిరణ్ కుమార్‌ను, టిడిపి నాయకులు మల్లికార్జున రెడ్డిని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి తమ్ముడు శ్రీ సంపత్ కుమార్ స్వామి ఉన్నారు.

# పట్టణంలో ఉచిత గుండె, న్యూరాలజీ మెగా వైద్య శిబిరం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వెంకటేశ్వర్ల పేటలోని సరస్వతీ విద్యా మందిరంలో ఆదివారం వరల్డ్ కార్డియాలజీ డే సందర్భంగా కార్డియాలజీ, న్యూరాలజీ ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, 2డి ఎకో, నరాల సంబంధిత వ్యాధులకు సంబంధించి దాదాపు 170 మంది ప్రజలు చికిత్స పొందారు. ఈ సందర్భంగా పాల్గొన్న డాక్టర్ కిరణ్ లక్కిరెడ్డి, డాక్టర్ సౌమ్యా రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం చిన్న వయసులోనే గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్స్ అధికంగా వస్తున్నాయని, అధికంగా బయటి ఆహారం తినడం, శారీరక శ్రమ తగ్గడం వలనే ఈ పరిస్థితి అని కావున పోషకాహారం తీసుకుంటూ వ్యాయామం లేదా వాకింగ్ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోనా ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 62వ ఆల్ ఇండియా చిల్డ్రన్స్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఎమ్మెల్సీకి ఆహ్వానం

### ఆఫ్ ఇండియా యూ ఎస్ ఓ సెక్రటరీ జనరల్ మీనా జైన్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలో ఇస్తా వేదికగా 62వ ఆల్ ఇండియా చిల్డ్రన్స్ ఫెస్టివల్ కార్యక్రమాలు గత మూడు రోజులుగా నిర్వహించడం జరుగుతుందని ఆదివారం ముగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందులలోని ఇస్తా లోనిర్వహించబడుతున్న 62వ ఆల్ ఇండియా చిల్డ్రన్స్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానం యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా యూ ఎస్ ఓ సెక్రటరీ జనరల్ మీనా జైన్ , వైస్ ప్రెసిడెంట్ నిఖిల్ బూత్రా స్వయంగా అందజేశారు. అనంతరం ఆయనతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పిల్లల ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించే లక్ష్యంతో యూ ఎస్ ఓ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవానికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు లభించింది. ముగింపు కార్యక్రమానికి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతుండటం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో యూ ఎస్ ఓ జాతీయ కౌన్సిల్ సభ్యుడు దాసరి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలోని ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

### శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి వారి సారథ్యంలో ఉచిత కంటి పరీక్షలు.. - అవసరమైన వారికి ఉచితంగా కంటీ ఆపరేషన్లు.. - అధ్యక్షుడు దేవతి సురేంద్ర , ఉపాధ్యక్షుడు వడ్లపూడి నాగభూషణం..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా బద్వేల్ చుట్టుపక్కల పరిసర గ్రామాల ప్రజల సేవార్థం కొరకు శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి వైద్యశాల వారి సహకారంతోఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారంనిర్వహిరు. కమిటీ నిర్వాహకులు ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత మెగా కంటి వైద్యశాల వైద్య శిబిరం నిర్వహించడమైనది వారు తెలిపారు. ఈ శిబిరానికి పరీక్షలు చేయించుకొని వారు జిరాక్స్ఆధార్ కార్డుతో వైద్య సిబ్బందినిసంప్రదించి కంటి వైద్య పరీక్షలు ప్రజలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణుడు డాక్టర్ రవితేజ, వంశీకృష్ణ మాట్లాడదు ఏ శిబిరం ద్వారా పేద ప్రజలు అధిక డబ్బులు వేచించి కంటి చికిత్సలు చేయించుకోవాల్సిన అవసరం లేదని వైద్య శిబిరాన్ని వచ్చిన ప్రతి వ్యక్తి నీ క్షుణ్ణంగా పరిశీలించి వారికి అవసరమైన మేరకు చికిత్సలు చేస్తామన్నారు. అదేవిధంగా ప్రధానంగా కంటి శుక్లములకు సంబంధించి మరియు ముదిరిన కంటి జబ్బులకు పరీక్షల అనంతరం వారి చికిత్స మేరకు ప్రత్యేకంగా బద్వేలు పట్టణము నుంచి ఉచితముగాఆసుపత్రి వాహనము ద్వారా తిరుపతి పట్టణంలోని మా ఆసుపత్రి నందు చికిత్స చేయించి మరల రెండవ రోజు ఉచితంగా బద్వేలు పట్టణానికి చేరుస్తామని డాక్టర్లు తెలిపారు కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియో గపరుచుకోవాలి పిలుపునిచ్చారు. బద్వేల్ పట్టణంలో దేవి నవరాత్రుల సందర్భంగా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరంలో పాల్గొనడం ఎంతో సంతోషదాయకమన్నారు అదేవిధంగా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి దేవస్థా నం అధ్యక్షుడు దేవత సురేంద్ర బాలయ్య శాస్వీత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ కుమార్ ఉపాధ్యక్షుడు



వడ్లపూడి నాగభూషణం మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోఉచిత కంటి వైద్య శిబిరానికి సహకరించిన వారుతుమ్మలపెంట సురేష్ బాబు వారి కుటుంబ సభ్యులకు దేవస్థానం కమిటీ సభ్యులు ధన్యవా దములు తెలిపారు. మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి మా ధన్యవా దములు ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు మరియు మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్గనైజర్స్ వై గౌరీ శంకర్ గౌరీ శంకర్ దిలీప్ కుమార్ రమ ణయ్య మరియు కంటి వైద్యశాలసిబ్బంది ఆలయ శాశ్వత ధర్మకర్త ప్రొద్దు టూరు కిషోర్ కుమార్ అధ్యక్షులు దేవతి సురేంద్ర వైస్ ప్రెసిడెంట్ వడ్లపూడి నాగభూషణం తిరువీధి లక్ష్మణరావు ఓబుల్ సెట్ చిన్న సుబ్బ రాయుడు సెక్రెటరీ చిప్పగిరి ఆంజనేయులు ట్రెజరర్ దేవతి వెంకట సుధాకర్ మరియు కమిటీ సభ్యులు సకల సుబ్బరాయుడు సొల్లేటి చిన్న సుబ్బరాజా బెస్తమల్ల శివ శంకర్ మధుళ్ళపల్లి సత్యం ఓలేటి వెంకటరమణ ఇమ్మడిశెట్టి నరసింహారావు పేరూరు పనింద్ర మధులపల్లి హర్షవర్ధన్ మరియు శ్రీ భద్ర కాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు

# శ్రీమహా చండీ దేవి రూపంలో ఈశ్వరీ దేవి అమ్మవారు

### ప్రత్యేక హెూదాతలుగా ఆర్యవైశ్యతగా సంఘం మాజీ అధ్యక్షుడు కే.వి సుబ్బారావు.

### ఎస్ ఎల్ ఎన్ పేపర్ మార్ట్ అధినేత పత్తి శ్రీనివాసులు

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమం నందు దేవి నవరాత్రుల సందర్భంగా జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి ఆదివారం శ్రీమహా చండీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచారు . ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సుబ్బారాయుడు స్వాములవారి ఆధ్వర్యంలో ఉదయం నుండి గణపతి పూజ .కుంకుమార్చన పూజ. పంచా మృతాభిషేకము. నవగ్రహ పూజ . తదనంతరము నవగ్రహ హెూమము శ్రీ మహా చండి దేవి హెూమము పలు పూజా కైంకర్యములు జరిగినవి. అశేష జన వాహిని హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు తీసుకొనుట జరిగినది. ఈరోజు శ్రీ మహా చండీ దేవి అమ్మవారికి ప్రత్యేక ఉభయ దాతలుగా కుప్పం వెంకట సుబ్బారావు శ్రేష్టి మాజీ వర్తక సంఘం అధ్యక్షులు వీరి శ్రీమతి శర్వాణి కుటుంబ సభ్యులు .పత్తి శ్రీనివాసులు వీరి శ్రీమతి లక్ష్మి నాగమణి కుమారులు సాయికుమార్ వసంత్ . శ్రీ సముద్రాల సుబ్బారాయుడు శ్రేష్టి వీ రి శ్రీమతి శ్రీదేవి కుమారుడు ప్రవీణ్ కుమార్ కుమార్తె శరణ్య . ఎం వి రాజశేఖర ఆచారి వీరి శ్రీమతి భాగ్యలక్ష్మి కుమారులు విగ్నేశ్వర్ నితిన్ నివాస్ . శ్రీ యారవ రమణారెడ్డి వీరి శ్రీమతి వెంకటసుబ్బమ్మ . కుమారులు సాయిరాం రెడ్డి కుమార్తె బిందు. ప్రత్యేక పూజలు నిర్వహించిరి . ఈ కార్యక్రమ నిర్వహణలో కమ్మర వెంకట రాజేష్



చిన్న బ్రహ్మయ్య చారి గారు సి.వి నాగేశ్వరరావు ఇతర కమిటీ సభ్యులతోపాటు. మహిళా మండలి సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేశారు నవరాత్రుల సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్న.యావన్మంది భక్తులకు ప్రత్యేక ఉభయ దాతలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిరి. ఈశ్వరి దేవి ఆశ్రమం కమిటీ సభ్యులు మహిళా మండలి సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకుని ఉదయా స్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహ స్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగర్తగా వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జీవితం అందరికీ ఆదర్శం

### - భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** దేశభక్తుడు సర్దార్ భగత్ సింగ్ జీవితం అందరికీ ఆదర్శణీయమని కాంగ్రెస్ నేత డా.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం భగత్ సింగ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేహం కంటే దేశం మిన్న అని భావించి ఆత్మబలిదానం చేసిన భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడని కొనియాడారు. యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, అమర్, ఉత్తన్న, వెంకటేష్, రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మహా చండీ దేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో మా లే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రు లఉత్సవాలు ఆదివార ంఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఏడవ రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్య క్రమాన్ని నిర్వహించారు. అమ్మవారు మహా చండి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్ర సాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతారంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో ఆదివారం పారిశుద్ధ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. స్థానిక సర్పంచ్ గుజ్జుల గంగయ్య ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. వాతావరణ మార్పులు,వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం క్షీణించి,దోమలు విజృంభించి సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని,ముందస్తు చర్యల్లో భాగంగా మురుగు నీటి కాలువలను మరియు ప్రధాన వీధులను శుభ్ర పరిచారు.

# యూ ఎస్ ఓ ఆధ్వర్యంలో పీస్ మార్చ్

దేశం భవిష్యత్తు విద్యార్థుల భుజాలపై నిలబడి ఉంది.

జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని గాంధీ కూడలి నుండి యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వై ఎస్ ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన పీస్ మార్చ్ ను జెండా ఊపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రారంభించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వం, సహజీవన విలువలు మరింత బలపడేలా యువత ముందుకు రావాలి. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతా భావాన్ని పెంపొందించడమే కాకుండా సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. భవిష్యత్ భారతదేశాన్ని నిర్మించేది నేటి విద్యార్థులే. వారిలో శాంతి, అహింస, గాంధేయ విలువలను నాటడం మనందరి బాధ్యత" అని అన్నారు. దేశం భవిష్యత్తు విద్యార్థుల భుజాలపై నిలబడి ఉంది. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా సామాజిక బాధ్యతల్లోనూ చురుకుగా పాల్గొనాలి. శాంతి, ఐకమత్యం, సహనం అనే విలువలను ఆచరణలో పెట్టినప్పుడే సుస్థిరమైన సమాజం నిర్మాణం సాధ్యం అవుతుంది" అని విద్యార్థులను ఉద్దేశించి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూ ఎస్ ఓ సెక్రటరీ జనరల్ మీనా జైన్ , వైస్ ప్రెసిడెంట్ నిఖిల్ బాత్రా , జాతీయ కౌన్సిల్ సభ్యుడు దాసరి భాను ప్రకాష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బొజ్జ మైసూర్ రెడ్డి కుమార్తె 'లతిక రెడ్డి' ఓణీ ఫంక్షన్‌కు ఎమ్మెల్సీ భూమిరెడ్డి దంపతులు

లతికా రెడ్డి ని ఆశీర్వదించిన భూమిరెడ్డి దంపతులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని ఎస్ ఎన్ బి గార్డెన్స్ లో ఆదివారం తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూర్ రెడ్డి కుమార్తె 'లతిక రెడ్డి' ఓణీ ఫంక్షన్ కు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఆయన సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి లు హాజరై లతిక రెడ్డిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తెచ్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైసూరరెడ్డి కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి పై షర్మిల వ్యాఖ్యలు గర్హనీయం

– గత వైకాపా పాలనలో ఎన్నో ఆలయాలు ధ్వంసం

– వీటిపై ఏనాడైనా ప్రశ్నించారా? – బిజెపి నేత గాలి హరిప్రసాద్



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం(టిటిడి)పై ఏపిసిసి చీఫ్ షర్మిలారెడ్డి వ్యాఖ్యలు గర్హనీయమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రమైన టిటిడి, ఆయా వాడల్లో ఆలయాలు నిర్మిస్తామంటే, వీటిపై షర్మిలారెడ్డి విమర్శలు శోచనీయం అన్నారు. భక్తుల కానుక, ముడుపులతో టిటిడి అభివృద్ధి చేస్తుందని, ప్రభుత్వ ప్రభావం ఎంత మాత్రం ఉండదన్నారు. 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్, కుల, మత, వర్గాల పేరుతో కలహాలు సృష్టించి అధికారానికి దూరమైందని ధ్వజమెత్తారు. గత వైకాపా పాలనలో ఎన్నో ఆలయాలు ధ్వంసమైనప్పుడు, ఏనాడైనా ప్రశ్నించారా? అని నిలదీశారు. పార్టీ ఉనికి కోసం మెజారిటీ గల హిందువులపై, బిజెపిలపై విమర్శలు గుప్పిస్తే ఊరుకోమన్నారు. టిటిడి, హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యోగ ఉపాధికై పోరాడుదాం

– ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ. నాయకులు. – ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 119వ. జయంతి వేడుకలు – నేటి యువత భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి – డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే ఊరి కొయ్యను ముద్దాడిన ధీరుడు భగత్ సింగ్ అని ఆయన స్ఫూర్తితో యువత ఉద్యోగ ఉపాధి కోసం పోరాడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాహుల్ లు అన్నారు ఈరోజు ఉదయం బద్వేల్ పట్టణంలోని బస్టాండ్ సర్కిల్ నందు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎద్దు రాహుల్ లు మాట్లాడుతూ..... దేశం గర్వించదగ్గ యోధుడు షాహిద్ భగత్ సింగ్ అని నేటి యువత స్ఫూర్తి ప్రదాత అన్నారు భగత్ సింగ్ 1907. సెప్టెంబర్ 28 న పంజాబ్లోని బంగ పంజాబ్లోని బంగ గ్రామంలో జన్మించాడు చిన్నతనం నుండి స్వతంత్ర పట్టిమ ఆకాంక్ష ఎక్కువ అని స్వాతంత్ర పోరాటంలో పాల్గొనేవాడు అన్నారు జలియన్ వాలాబాగ్ ఉదంతం ఆయన జీవిత చరిత్రని మార్చేసింది రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని సైతం గడగడలాడించినటువంటి వీరుడు భగత్ సింగ్ అన్నారు ఆయన అనునిత్యం స్వచ్ఛ స్వాతంత్రం కోసం పరితపించేవాడని మత సామరస్యాన్ని ఎక్కువ ప్రాధాన్యత నిచ్చేవాడు అన్నారు ఆయన స్ఫూర్తితో విభజన హామీల సాధన కోసం ఉద్యోగ ఉపాధి హక్కుల కోసం యువత పోరుబాట పట్టాలని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖలలో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టడం లేదన్నారు కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను మరిచిందని ఏపీకి టోపీ పెట్టిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీసి హక్కుకు సాధించడంలో విఫలం చెందిందన్నారు ఏపీ అంటే కేవలం అమరావతి పోలవరం కాదని వెనకబడిన రాయలసీమలో




ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభానికి చర్యలు చేపట్టాలన్నారు ఉక్కు పరిశ్రమ శిలాఫలకాలు కార్యక్రమం అవుతుంది తప్ప పుణ నిర్మాణానికి ఎక్కడ చర్యలు చేపడం లేదని ప్రభుత్వాలు మారుతున్న ఉక్కు పరిశ్రమ ముందుకు సాగలేదని అన్నారు ఉక్కు పరిశ్రమ వస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా వందలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని ఇతర రాష్ట్రాలకు దేశాలకు వలసలు పోవడం తగ్గుతుందన్నారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్ కే ఆదిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ నాయకులు ఎస్కే ఫయాజ్,శ్రీనివాసులు, మౌలాలి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం

– డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.ఖాజా మొహిద్దీన్

– తాళ్లపల్లి పిహెచ్సిలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.ఖాజా మొహిద్దీన్ అన్నారు. ఆదివారం మండలంలోని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ జన్మదినం పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ఆయా వ్యాధులపై సంబంధిత వైద్యులతో స్క్రినింగ్ పరిక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, క్షయవ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ వైద్య శిబిరాలు మహిళలకు గొప్ప వరమని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి పిహెచ్సి వైద్యులు సుభాషిణి, పృధ్వి కుమార్ రెడ్డి, నిహారిక, శాంతి, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఊటుకూరులో స్మార్ట్ ఈ-రేషన్ కార్డు పంపిణీ



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు 45వ డివిజన్లోని రేషన్ షాపులో ఈరోజు స్మార్ట్ ఈ-రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి , తెలుగు దేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నరసింహారెడ్డి ఆదేశానుసారం లబ్ధిదారులకు స్మార్ట్ ఈ-రేషన్ కార్డులు అందజేయడం జరిగింది. ఈ కార్డుల ద్వారా రేషన్ సరఫరాలో పారదర్శకత పెరగడమే కాకుండా, అక్రమాలకు తావు లేకుండా ప్రజలకు న్యాయమైన మోతాదులో నాణ్యమైన సరుకులు అందుతాయని నేతలు పేర్కొన్నారు. ఈ స్మార్ట్ కార్డ్ విధానం అమలుకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు, నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రజానుకూల చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇదే ధోరణిలో పరిపాలన కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోసుల రాజగోపాల్ రెడ్డి, గుత్తిరెడ్డి గంగిరెడ్డి, శ్రీరాములు, శ్రీనివాసులు, చెన్నం శెట్టి మహేష్, బీజేపీ నాయకులు గుత్తిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గుర్రాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా సేవా సంస్థ అధ్యక్షుడిగా లేవాకు వేంకట సుబ్బారెడ్డి

## మానవత నూతన కార్యవర్గం ఎన్నిక

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చెన్నూరు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నెలవారీ కార్యక్రమంలో భాగంగా స్థానిక సంకీర్తన రామాలయంలో జరిగిన సమావేశంలో నూతన మండల అధ్యక్షుడిగా లేవాకు వెంకట సుబ్బారెడ్డి, కార్యదర్శిగా పాతకుంట కార్తీక్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సదా శివారెడ్డి, ట్రెజరర్ గా పి.నారాయణ రెడ్డి, అనుబంధ కార్యకర్తగా టి.సి చంద్ర యాదవ్,చైతన్య ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా పి. అమరనాథ్ రెడ్డి,విద్య ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా ఏ.వి గురు ప్రసాద్,వైద్యం ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా టి.ఏ భరత్ రెడ్డి, అత్యవసర ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా బి.చంద్ర ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లేవాకు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ కమిటీ సభ్యుల సమిష్టి కృషితో మానవతా సేవా సంస్థ ద్వారా మండల ప్రజలకు సేవ



అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సేవ చేసేందుకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. అనంతరం కమిటీ సభ్యులు అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్ల మున్సిపల్ వార్డులు పెంపు

**- అదనంగా ఏడు వార్డులు పెంపుదల - ఆశావాహులకు సువర్ణ అవకాశం - 27 వార్డులకు చేరనున్న ఎర్రగుంట్ల మున్సిపాలిటీ**
**- జమ్మలమడుగు లో 5 వార్డులు పెంపుదల - వార్డులు విభజన సరిహద్దుల కసరత్తుపై మున్సిపల్ అధికార యంత్రాంగం**

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మున్సిపాలిటీ వార్డుల పెంపుదలపై రాష్ట్ర డైరెక్ట్ మున్సిపాలిటీ అథారిటీ తీసుకున్న సంచలనాత్మకమైన నిర్ణయంతో ఎర్రగుంట్ల మున్సిపాలిటీ రూపు రేఖలు మారనున్నాయి. అదనంగా ఏడు వార్డులు పెంపుదల చేస్తూ డైరెక్ట్ మున్సిపాలిటీ అథారిటీ ఉత్తర్వులు జారీ చేసింది.అలాగే జమ్మలమడుగు లో కూడా 5 మున్సిపల్ వార్డులను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. డీఎంఏ ఉత్తర్వుల మేరకు ఎర్రగుంట్ల మున్సిపాలిటీ యంత్రాంగం వార్డుల విభజన కసరత్తు చేపట్టారు. ప్రస్తుతం ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డులు ఉన్నాయి.సుమారు 24 వేల ఓట్లు 35వేల జనాభా ఉన్నట్లు మున్సిపల్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం మున్సిపల్ గణాంకాల ద్వారా ఎర్రగుంట్ల మున్సిపాలిటీలో ఏడు వార్డులు అదనంగా పెంపుదల జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎర్రగుంట్లలో ఉన్న 20 వార్డులను విభజించనున్నారు. అందులో 1వ వార్డు నుంచి 20 వార్డుల వరకు ఉన్న జనాభా, ఓటర్ల శాతం ప్రకారం విభజన జరిగే అవకాశం ఉంది. ఒక్కొక్క వార్డుకు 850 ఓటర్లు తగ్గకుండా 1050 ఎక్కువ కాకుండా వార్డును విభజించాల్సి ఉంది. అలా విభజన చేస్తే 27 వార్డులు ఏర్పడే అవకాశం ఉందని మున్సిపల్ యాక్ట్ తెలియజేస్తోంది. అదనంగా ఏర్పడే 27 వార్డులు ఏర్పాటుపై ఇప్పటికే ఎర్రగుంట్ల మున్సిపాలిటీ కమిషనర్ శేష ఫణి టౌన్ ప్లానర్ విభాగానికి సూచన సలహాలు అందించారు. ఈ వార్డుల విభజనపై అదనంగా ఏర్పడుతున్న 7వార్డుల ఏర్పాటుపై ఎవరికైనా అభ్యంతరం ఉంటే అక్టోబర్ 6 వ తేదీలోగా మున్సిపాలిటీలో స్వీకరిస్తారు. అక్టోబర్ 8వ తేదీ లోగా పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపిస్తామని అన్నారు. అక్కడ




నుంచి అక్టోబర్ 10వ తేదీన నివేదిక డైరెక్ట్ మున్సిపాలిటీ అథారిటీకి పంపిస్తామని అన్నారు. 12వ తేదీ ప్రభుత్వం ఈ వార్డుల నివేదికను పరిశీలించి 14వ తేదీన జీవో విడుదలవుతుందని అన్నారు. దీంతో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలు 27 వార్డులకు జరు గనున్నాయని స్పష్టమవుతుంది.

### ఆశావాహులకు సువర్ణ అవకాశం

ఎర్రగుంట్ల మున్సిపాలిటీలో 20 వార్డుల నుంచి 27 వార్డులకు పెరగటం వలన రాజకీయ పార్టీలలోని ఆశావాహులకు సువర్ణవకాశం లభించనుంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్క వార్డులో బహు నాయకత్వం ఉంది. దీంతో 7 వార్డులు అదనంగా పెరగటం వలన ఆశావాహులకు ఇది సువర్ణ అవకాశంగా మిగులుతుందని కొందరు రాజకీయ మేధావులు చర్చించుకుంటున్నారు.

## తెలుగు గంగ రైతుల కోసం జరిగే గ్రామబాట కరపత్రం విడుదల

**- మద్దతు పట్టించిన అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర కమిటీ**
**- రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** తెలుగన్న ప్రాజెక్టు కింద కడప జిల్లాలో 1,67, వేల ఎకరాల సాగునీటి ఆయకట్టు కలిగిన తెలుగుగంగ ప్రాజెక్టు రైతుల కోసం అక్టోబర్ ఒకటవ తేదీ నుండి కడప జిల్లా రైతు సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే గ్రామబాట జయప్రదం కోసం కడప జిల్లా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ, దువ్వూరు మండల శాఖ అధ్యక్షులు కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన దువ్వూరు పట్టణంలో గ్రామబాట వివరాల తో కూడిన కరపత్రం విడుదల చేశారు. గ్రామ బాట కార్యక్రమానికి అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రెడ్డి సంఘము సభ్యులు ఇరగంరెడ్డి శివారెడ్డి, ముడుమాల కొండారెడ్డి, జోన్నవరం సుబ్బారెడ్డి, నారుపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి హాజరై గ్రామబాట జయప్రదంలో అఖిల భారత రెడ్డి సంఘం సభ్యులు భాగ స్వాములు అవుతామని తెలియజేసి కరపత్రాలు విడుదల కార్య క్రమంలో పాల్గొన్నారు. అలాగే ఈ కరపత్రాలు విడుదల కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు, మాజీ మిలటరి సభ్యులు అంద్రోతు. రామచంద్రయ్య, అంద వెంకటపతి తదితరులు పాల్గొన్నారు

## డీఎస్సీ 2025లో ఫలితాలు సాధించిన అభ్యర్థులకు కె.ఆర్ టీమ్ ఆధ్వర్యంలో సన్మాన సభ

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** పద్యాలు పట్టణంలోని కె.ఆర్.టి.యం వారి ఆధ్వర్యంలో7 సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారిగా డీఎస్సీ 2025 లో ఉత్తీర్ణత సాధించిన బద్వేల్ పట్టణానికి చెందిన బలిజ కులస్తులకు చెందిన అభ్యర్థులు ప్రభుత్వ ఉపాధ్యాయ పొందినందుకు కె ఆర్ టీమ్ ఆధ్వర్యంలో స్థానిక నెల్లూరు రోడ్ లో ఉన్నటువంటి జీవీకే ఫంక్షన్ హాల్ నందు ఆదివారం వారిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యా య పోస్టులను పొందిన ముంతల వెంకట కవిత, నల్లి అరుణ, సుగితి శారద,హనుమంతు కళ్యాణి, అక్కిశెట్టి ప్రమీల ,గుడిసిపాటి ప్రభాకర్ గార్లను సన్మానించడం జరిగింది.. అలాగే అండర్15 నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రావీణ్యత సాధించిన నల్లి సాయి నిహాస్ ను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ధర్మిశెట్టి వెంకటరమణ , సాయి హరిణిబ్యూటీ క్లినిక్ అండ్ ఇన్స్టిట్యూషన్ అధినేత్రి ఆవుల సుజిత పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యా య పోస్టులను నియామక పత్రాలు పొంది న వారి గుర్తించి వారందరినీ ఒక వైదికపైకి తెచ్చి సన్మానించిన కేఆర్ టీం వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివి గారు, ఎల్ఐసి



సుబ్బారావు , ముద్వా నరసింహులు గా, టీచర్స్ బ్రహ్మయ్య , రామాయణపు శ్రీనివాసులు , రామాయణపు వెంకటరమణ , సింగ సాని కిరణ్ పాల్గొన్నారు.. కె ఆర్ అడ్మిన్ టీం తోట రాము, గోగురామయ్య, గాజుల హరికృష్ణ, గాజులు వంశీ రాయల్, కొమ్మూరి సుబ్రహ్మణ్యం, ముంతల సురేష్, తదితరులు పాల్గొన్నారు

## సేవలను విస్తృతం చేసేందుకు కృషి చేయాలి

**- మానవత మాసాంతర సమావేశం**




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మానవత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను మరింత విస్తృతం చేసేందుకు కృషి చేయాలని ఆ సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగశ్వరబాబు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో మానవత మాసాంతర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ, సంబంధిత నగదును ఛైర్మన్, అధ్యక్షునికీ అందజేశారు. వారు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాల కాలం నుంచి మానవత ద్వారా వివిధ సేవలు అందిస్తున్నామని, అందుకు ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. ఉత్తమ సమాజ నిర్మాణమే మానవత అంతిమ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మానవత కుటుంబ సభ్యులు చైతన్య కుమార్, సుభాష్, చలపతి, సుబ్బయ్య, బాలాజీ, గంగయ్య, డా.రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యం

**షామీరియా, లా కాలేజీ బ్రిడ్జిల నిర్మాణ భూమి పూజ కార్యక్రమం లో**
**టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి**

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి లు పేర్కొన్నారు. నగరంలోని పాత బస్టాండ్ వద్ద షామీరియా బ్రిడ్జి, లా కాలేజీ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులకు వారు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూస్తున్న రెండు కీలక వంతెనల పనులు ప్రారంభం కావడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుందని చెప్పారు. ఈ రెండు వంతెనలు పూర్తి అయితే నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. ఎన్నికల ముందు మాట ఇచ్చామని, ఇచ్చిన మాటకు కట్టుబడి నిర్మాణ పనులను పూజతో ప్రారంభించామని చెప్పారు. ఏండ్ల తరబడి ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్న గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్నేళ్లుగా యానాధ కాలనీలో నివాస ప్రజలకు ఇండ్ల పట్టాల కోసం ఎదురుచూశారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద వారికి ఇండ్ల పట్టాలను అందివ్వడంతోపాటు జనన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి ఆ పత్రాలను అందివ్వడం జరిగిందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం



అభివృద్ధి దిశగా పయనిస్తుందని, ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నెరవేరుతున్నాయని నెరవేరిన పథకాలను వివరించారు. అక్టోబర్ 4 నుండి ఆటో డ్రైవర్లకురూ, 15000 సాయం ప్రభుత్వం ప్రారంభిస్తుందని, గత ప్రభుత్వం రూ, 12000 మాత్రమే ఇవ్వగా, కూటమి ప్రభుత్వం మూడు వేలు పెంచి ఇవ్వనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డులు పంపిణి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు దువ్వూరు మండలం నేలటూరు గ్రామం 6 వ రేషన్ షాప్ నందు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నేలటూరు గ్రామ టిడిపి నాయకులు పొలిమేర రవీంద్రారెడ్డి. రేషన్ షాప్ డీలర్ కొత్తపల్లి శ్రీని వాసులు. టిడిపి యువ నాయకులు సంజీవరాయుడు యాదవ్ టిడిపి బూత్ ఇంచార్జ్ మంచినీళ్ల బ్రహ్మయ్య యాదవ్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## గుజిలీవ్యాపారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ

### రాగి వైరు అమ్మడానికి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలి - సీఐ సీతారామిరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల లో గుజిలీ వ్యాపారాలు చేసే వారిని ఆదివారం సీఐ సీతారామిరెడ్డి పోలీస్ స్టేషన్కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా నేరస్తులు రాగి వైరును అమ్మడానికి వస్తే తక్షణమే వారి వివరాలను పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని వారికి సూచించారు. ఈ మధ్యకాలంలో అక్కడక్కడ పొలాల దగ్గర మోటర్ల వద్ద ఉన్న వైర్లను దొంగలు దొంగలించుకొని పోయి అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ వైరు దొంగల వల్లరైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారికి తెలిపారు. రైతులు పడుతున్న ఇబ్బందులను వారి కష్టాలనుఒక్కసారి ఆలోచించాలని వారికి తెలిపారు.ఒక వేళ ఎవరైనా గుజిలి షాప్ యజమానులు అక్రమంగా రాగి వైరును దొంగిలించిన వారి వద్దనుండి కొనుగోలు చేస్తే దొంగతనం చేసిన వారిమీద, దొంగ సొత్తు కొన్నవారి మీద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## వైయస్ భాస్కర్ రెడ్డిని కలిసిన యువనాయకుడు మార్తల బాలఓబుల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి లో హైదరాబాదులో తన నివాసం వద్ద ఆదివారం ఎర్రబల్లి కొత్తపల్లె వైసీపీ పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు మార్తల బాల ఓబుల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వాటిలో భాగంగా ముందుగా వైయస్ భాస్కర్ రెడ్డి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుంటూ, పులివెందుల రాజకీయ పలు విషయాలను ఆయనతో చర్చించారు. అనంతరం వైయస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల వ్యాప్తంగా వైసిపి పార్టీ అభివృదే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేసే రాబోవు రోజులలో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి ని చేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వైసిపి పార్టీని నమ్ముకున్న వారికి ప్రతి ఒక్కరికి పార్టీ తరపున అండదండలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీని కలిసిన ఇస్కాన్ టెంపుల్ ప్రధాన అర్చకులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** తిరుపతి ఇస్కాన్ టెంపుల్ ప్రధాన అర్చకులు శ్రీ గోవర్ధన్ విహారి దాస్ , జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ లు ఆదివారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపులివెందుల పట్టణంలో ఇస్కాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. పులివెందులలో ఇస్కాన్ ఆలయం నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# మేటి రచయిత 'ఇమాం సాహెబ్'

### డిఆర్వో ఎం.విశ్వేశ్వర నాయుడు




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నేటి సమాజానికి అవసరమైన విలువైన అనేక అంశాలను తన 'సూక్తి సుధా లహరి' పుస్తకం ద్వారా అందించిన మేటి రచయిత కీ.శే.డి.ఇమాం సాహెబ్ అని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడు అన్నారు. కడప ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విశ్రాంత తెలుగు అధ్యాపకులు కీ. శే. డి. ఇమామ్ సాహెబ్ రచించిన 'సూక్తి సుధా లహరి' అనే గ్రంథావిష్కరణ సభ వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో, ఇమామ్ సాహెబ్ కుమారులు డి. రమేష్ బాబు, డి.రవి కుమార్, కుమార్తె డి.పద్మజల పర్యవేక్షణలో ఆదివారం సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కడప జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి ముందుగా వేదికపై ఉన్న అతిథులతో, ఇమాం సాహెబ్ కుటుంబ సభ్యులతో కలసి 'సూక్తి సుధా లహరి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇమాం సాహెబ్ వృత్తిరీత్యా అధ్యాపకుడు, సాహిత్యాన్ని బాగా అధ్యయనం చేసినవారు కావడం వల్ల సమాజంలోని వ్యక్తులు ఉన్నత వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవడానికి అవసరమైన పలు విషయాలను సాహిత్యం ఆధారంగా నిక్షిప్తం చేసి గ్రంథాన్ని రాయడం విశేషమన్నారు. సభాధ్యక్షులు, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఇమాం సాహెబ్ క్రమశిక్షణ, నిబద్ధత కలిగినవారన్నారు. రామాయణం, భారతం, భాగవతాలను చక్కగా అవగతం చేసుకొని 'సూక్తి సుధా లహరి' గ్రంథాన్ని రచించారంటూ అందులోని కొన్ని పద్యాలను ఉదాహరించారు. ప్రసిద్ధ సైకాలజిస్ట్ డా. వల్లూరు బ్రహ్మయ్య మాట్లాడుతూ ఇమాం సాహెబ్ పద్ధత్కైన మనిషని, ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే వ్యక్తిత్వం కలవారన్నారు. ఆయన రాసిన గ్రంథం చాలా సమగ్రంగా ఉందని, వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన లక్షణాలను అందులో సాహిత్యంతో సమ్మిళితం చేసి రూపొందించారన్నారు. పుస్తక సమీక్షకులు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ 'సూక్తి సుధా లహరి' గ్రంథంలో వేదవ్యాసుడు-మహాభారతం, విద్య ఔన్నత్యం, ధ్యానం, యోగాభ్యాసం, వేద వ్మాయం, నమ్మకం, సంకల్ప బలం, అపార్థం-అనర్థం మొదల్కెన 21 వ్యాసాలు ఉన్నాయన్నారు. ఆయా వ్యాసాల్లోని విషయాన్ని పరిచయం చేశారు.ఆత్మీయ అతిథి, మొల్ల సాహిత్య పీఠం వ్యవస్థాపకులు డాక్టర్ విద్వాన్ గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ ఇమాం సాహెబ్ రాసిన గ్రంథంలో భావితరాలకు పనికివచ్చే పలు విషయాలు ఉన్నాయని, అందువల్ల ఈ గ్రంథం విద్యార్థులకు పాఠ్యగ్రంథంగా ఉండదగిందన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విశ్రాంత జువాలజీ అధ్యాపకులు డాక్టర్ ఎం.సి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఇమాం సాహెబ్‌కు, తనకు యాభై సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. ఇమాం సాహెబ్ గతంలో రచించిన 'సూక్తి రత్నావళి' పుస్తకాన్ని తానే ప్రచురించానన్నారు.విశ్రాంత తెలుగు అధ్యాపకులు డా. కే.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఇమాం సాహెబ్‌తో తనకు 1989లో పరిచయం ఏర్పడిందన్నారు.తాను ఆయనను అన్నా అని పిలిచేవాడినన్నారు. విశ్రాంత స్టెప్ సీఈవో డా.మలిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తాను జిల్లా అధికారిగా, జిల్లా అధికారుల సంఘం క్లబ్ బాధ్యులుగా ఉన్నప్పుడు ఆయన అందించిన సహకారం మరువలేనిదన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి భూమి రెడ్డి స్వరూపరాణి సభా సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం సాహెబ్ కుటుంబ సభ్యులు, గోవిందరెడ్డి, పుత్తా పుల్లారెడ్డి, శ్యామసుందర్ రెడ్డి, జానమద్ది విజయ భాస్కర్, రాజారెడ్డి, కొత్తపల్లి రామాంజనేయులు, కొం దూరు జనార్దన రాజు, చెంచిరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణరావు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**25 సంవత్సరాల తర్వాత స్నేహితులందరూ ఒకే చోట తీపి జ్ఞాపకాలు వశిష్ట హైస్కూల్ 1999-2000 పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం,**



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ప్రొద్దుటూరు రోడ్ లోని ఏవన్ సురేష్ మినీ ఫంక్షన్ హాల్ నందు ఏపీ మహేష్ ఆధ్వర్యంలో వశిష్ట హైస్కూల్ లో 1999, 2000, సంవత్సర 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకో వాలన్న ఆలోచనతో గత వారం రోజుల పాటు ఏపీ మహేష్ తమ మిత్రులు పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకొని ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన గురువులకు మెమెంటోళ్లు శాలువాలతో ఘనంగా సత్క రించారు. 25 సంవత్సరాల తర్వాత తాము బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలలో తీపి గుర్తులను గుర్తుతెచ్చుకొని సరదాగా నవ్వులతో ఒకరికొకరు ఆనందాలను పంచుకున్నారు. అప్పటి బాల్య స్నేహితుల తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎక్కడికెక్కడో స్థిర పడిన పలువురు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతగానో ఆనందాన్ని ఇచ్చిందని తమ తమ ఉపన్యాసాలలో పేర్కొన్నారు. 10వ తరగతి ఆనాటి స్నేహ బంధాలు ఈ అపురూపమైన ఆత్మీయ సమ్మేళనం మరువలేనిదిగా మరుపురానిధిగా మునిపెన్నడూ చూడని స్నేహబంధం మన స్నేహం అన్నట్లుగా పాత మధుర స్మృతులను గుర్తు చేసుకోవడం మరింత ఆనందాన్ని నెమరు వేసుకోవడం జరిగింది. అవును స్నేహానికి మించినవారు ఈ లోకంలో ఎవరూ లేరు మంచి స్నేహం ఉన్నతమైన స్థితిలో నిలబెడుతుంది కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకుంటుంది. ఒక మంచి పుస్తకం వంద మంది మిత్రులకు సమానం కానీ ఒక మంచి స్నేహితుడు ఒక గ్రంథాలయం తో సమానం స్నేహం అద్భుతమైనది.ఈ కార్యక్ర మంలో వశిష్ట స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కరస్పాండెంట్ తెలుగు ఉపాధ్యాయుడు ఆముదాల ప్రభాకర్ రెడ్డి, మాథ్స్ టీచర్ రామ సుబ్బారెడ్డి, సోషల్ రమణారెడ్డి, ఎన్ఎస్ మస్తాన్ వల్లి, హిందీ సురేష్ పాల్గొని తమ అమూల్యమైన ప్రసంగాలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో 1999,2000 పదవ తరగతి పూర్వ విద్యార్థులు వేదికపై ఒకరికొకరు వారు పరిచయ అనుభవ విషయాలపై ఒకరికొకరు పంచుకున్నారు.

## చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా పురస్కారం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.వి కృష్ణారెడ్డి కి శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "ఉత్తమ సేవా పురస్కారం - 2025" అవార్డు లభించింది, ఈ కారణంగా ఆయనను శాలువా, పూలమాలాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ కృష్ణారెడ్డి అధ్యాపకునిగా విద్యార్థులకు బోధనలోనే కాకుండా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా సమాజంలో పలు సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహి ంచారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలు, జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొనడం, కళాశాలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం వంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించారని వివరించారు. ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ పురస్కారం లభించడం ఎంతో సంతోషకరమని, ఇది కళాశాల ప్రతిష్టను మరింతగా పెంచిందని ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి కి అభినందనలు తెలియజేశారు. అలాగే సహచర అధ్యాపకులు , విద్యార్థులు, డాక్టర్ కృష్ణారెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ అవార్డు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు ఆయనను ప్రేరేపిస్తుందని, ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి ఇది ఒక ప్రోత్సాహకరమైన గుర్తింపుగా నిలుస్తుందని తెలిపారు.

# కాత్యాయని దేవీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ వాసవి మాత



**వేముల, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా ఆదివారం వేముల మండలం లోని స్థానిక వేములలో ఉన్నటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు కాత్యాయని దేవీ అలంకారం లో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు.కాత్యాయని దేవీ అలంకారం లో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ వాసవి మాత. ఈ సందర్భంగా తెల్లవారుజామున అమ్మవారి కి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూల అలంకరణతో పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు,ఆర్యవైశ్య సంఘం వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాసవి మాతకు మినాక్షి అలంకారం

### సాయంత్రం భక్తులకు దర్శనమిచ్చిన విశిష్ట సుందర రూపం



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం (అమ్మవారి శాలలో) శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు (ఆదివారం) అమ్మవారికి విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఉదయం మూలవిరాట్ వాసవి దేవికి పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది, సాయంత్రం వాసవి మాతను మినాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనార్థంగా సమర్పించారు, ఆలంకార దర్శనం కోసం స్థానిక భక్తులు తరలివచ్చారు, రాత్రి మంత్రపుష్పం, దస మంగళహారతులు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు భక్తిపరంగా నిర్వహించబడ్డాయి.

# శ్రీ శ్రీ శ్రీ లలితా పరమేశ్వరిదేవి శరన్నవరాత్రులు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీలోని సొసైటీ కాలనీలో గల అయ్యప్పస్వామి దేవస్థానం నందు జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ లలితా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీ కామాక్షి దేవి అలంకారం చేసి, ప్రత్యేక అభిషేకాలు, మంగళహారతులు ఘనంగా జరిగాయి వేదమంత్రోచ్చారణల మధ్య భక్తులు అమ్మవారిని దర్శించుకొని తులసి, కుంకుమార్చనలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలి వచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అమ్మవారి ఆలయ ప్రాంగణం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వినియోగం ఉత్సవాల విజయవంతం కోసం స్థానికులు, సేవా వృందం చేసిన కృషిని ఆలయ నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. రాబోయే రోజుల్లో మరిన్ని విశేష కార్యక్రమాలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# శ్రీ మీనాక్షి దేవి అలంకారంలో వాసవి మాత

### శరన్నవరాత్రుల 7వ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులోని వాసవి కన్యకా పరమేశ్వరి (అమ్మవారి శాలలో) దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు ఆదివారం అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకంతో ప్రారంభమైన కార్యక్రమాలు, సాయంత్రం వాసవి మాత ఈ మీనాక్షి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమివ్వడముతో వైభవంగా సాగాయి, ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది, రాత్రి సమయంలో మంత్రపుష్పం, దస మంగళహారతులు ఘనంగా నిర్వహించగా, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు అరవేటి సుబ్బారావు తెలిపారు.

# వన విహారిదేవి అలంకారంలో తోట ఉత్సవం నందు భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి

### ఆలయ సన్నిధిలో పచ్చని చెట్లతో వానోత్సవం ఏర్పాటు చేసిన విగ్నేశ్వర దేవతమూర్తులు అష్టలక్ష్మి దేవతలు ఆకర్షణీయంగా నిలిచినది. అమ్మవారిని దర్శించుకునేందుకు కట్టుదిడ్డవైనా క్యూలైన్లు ఏర్పాటు చేసిన కమిటీ..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు శ్రీ వాసవి దసరా నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏడవ రోజు వనవిహారి దేవి అలంకరణలో శ్రీ కన్యకా పరమేశ్వరివాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం బద్వేల్ ఆర్యవైశ్య వర్తకసంఘం ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో లక్షలాది రూపాయలు వేచించి అమ్మవారు వన విహారి అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రాంగణమంతా పచ్చని చెట్లతో తోరణాలతో వివిధ రకాల కూరగాయలు పండ్లు ఫలాలు తోటను ఏర్పాటుచేసి భక్తులు ఆలయం ప్రాంగణంలోకి ప్రవేశించినప్పటి నుంచి పచ్చడి తోటలో విహరిస్తున్నట్లు అమ్మవారిని కళ్ళకు కట్టినట్లు అద్భుతంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించాలి. తోటలో అమ్మవారి పరిసర ప్రాంతాలలో పలు దేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేసి అదే విధంగా జంతువులు సంచరిస్తున్నట్లు అదేవిధంగా నవ వినాయకులు మంగళ వాయిద్యాలు వాయిస్తూ అమ్మవారి ప్రార్థన చేస్తున్నట్లు దృశ్యాలను భక్తులను ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఆకర్షణగా నీటి కొనలను ఏర్పాటు చేసి వాటిలో బాతులు చేపలు సంచరిస్తున్నట్లు ఏర్పాటు చేశారు. వనంలో కుందేళ్ళు పావురాలు పలు రకాల బొమ్మలు ఏర్పాటు చేయడం లేదు విశేషంగా కార్యక్రమం ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు, కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజు ఉపా ధ్యక్షులు మాలపాటి వెంకటేశ్వరరావు చలపాటి రవికుమార్ జూటూరు నాగరాజా చాటకొండు సత్యనారాయణ ప్రసాద్ యాదాల కృష్ణమూర్తి దరిసా సుబ్బరాజా జాయింట్ సెక్రటరీ సగల్ల గోవిందస్వామి దిండుకుర్తి సుబ్బరాయుడు చిన్ని నరసింహారావు సకల రాధాకృష్ణమూర్తి గుబ్బా వెంకటసుబ్బయ్య ఆర్యవైశ్య కమిటీ సభ్యులు వంద వాసి వెంకటరమణ శ్రీరాములు కొండపల్లి సాయి ఇమ్మడి శెట్టి హరి మనోజ్ జగదీష్ దరిశ సుబ్రహ్మణ్యం ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు భూపాలం రాఘవ ఉపాధ్యక్షుడు పైడిమర్రి ఓబయ్య కమిటీ సభ్యులు చలపాటి అనీష్ సుబ్రహ్మణ్యం. పైడిమర్రి సుబ్రహ్మణ్యం హరి తదితరులు కమిటీ సభ్యులు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతలలిత గౌరవ అధ్యక్షురాలు కొండపల్లి దేవి చింతకుంట ధనమ్మ కార్యదర్శి ధనమ్మ వందవాసి ధన పేర్ల కళ్యాణ్ చలపాటి కృష్ణకుమారి జూటూరు పద్మ మహిళా మండలి సభ్యులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో అమ్మవారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొంటారని తెలుసుకున్న బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప అర్బన్ ఎస్సైలు సత్యనారాయణ జయరాం రెడ్డి పోలీస్ సిబ్బంది మహిళ పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఎలాంటి భక్తులకు అసౌకర్యం కలిగించకుండా అమ్మవారిని ప్రశాంత వాతావరణంలో దర్శించుకునేందుకు ఆలయ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ కలగకుండా ప్రత్యేక ప్రణాళికతో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కమిటీ సభ్యులు పంపిణీ చేసిన ప్రసాదాలను స్వీకరించారు.

# అలరించిన బాలసుందరీ దేవి అలంకారం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణంలో ఆదివారం ఏడవ రోజు ఉత్సవాలలో పట్టణంలోని దసరా నిర్వహించే ఆలయాలలో బాలత్రిపుర సుందరీ దేవి అలంకారం నిర్వహించారు.

**అమ్మవారిశాలలో..**

దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా ఆదివారం ఏడవవ రోజు మెయిన్ బజార్ లోని అమ్మవారిశాల నందు వాసవాంబకు బాలత్రిపుర సుందరీ దేవి అలంకారం నిర్వహించారు. ముందుగా ఉదయం శ్రీ అరుణ హెూమము, శ్రీ మహా నారాయణ హెూమము, శ్రీ ధన్వంతరి హెూమము, శ్రీ వాసవీ మాత మూల మంత్ర నిత్య హెూమం, ధన్వంతరి యంత్రార్చన, రాత్రి శ్రీ మహారుద్ర యంత్రార్చన, స్వర్ణ చక్రమేరువుకు సుగంధ ద్రవ్యాలతో అర్చన నిర్వహించారు. రాత్రి వాసవీమాతకు బాలత్రిపుర సుందరీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**చెన్నకేశవస్వామి ఆలయంలో మహాలక్ష్మి దేవి సమేత చెన్నకేశవ స్వామి అలంకారం..**



దసరా ఉత్సవాలలో భాగంగా స్థానిక పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం నుండి అంగరంగ వైభవంగా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు ఆదివారం మహాలక్ష్మి దేవి సమేత చెన్నకేశవ స్వామి అలంకారం నిర్వహించారు. ముందుగా ఉదయం ఆలయంలో ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# శిల్పారామంలో దసరా ఉత్సవాల సందడి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** దసరా ఉత్సవాలు లో భాగంగా దసరా సెలవుల సందర్భంగా శిల్పారామం జన సంద్రంగా మారింది. శిల్పారామంలో సాంస్కృతిక కళావేదికపైన మిస్పా మూవీ మీడియా సి.పద్మాకర్ వారి సహకారంతో నగరానికి చెందిన ఏయం డ్యాన్స్ అకాడమీ విద్యార్థిని, విద్యార్థులు తమ పల్లె జానపదాలు, శాస్త్రీయనృత్యాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకులను హెూరెత్తించాయి.తమ ఆనందంతో ప్రేక్షకులు చప్పట్ల రూపంలో తెలిపారు. శిల్పారామం పరిపాలన అధికారి ఎస్.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ దసరా పండగ పర్వదిన సందర్భంగా ఈనెల 30 వ తేదీన, అక్టోబర్ 2 తేదీలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కావున కడప నగర ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ఈ కార్యక్రమంలోని పాల్గని జయప్రదం చేయవలసిందిగా కోరారు

# శ్రీ భవానీదేవి అలంకారంలో వాసవిమాత



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఆదివారం ఏడవరోజు అమ్మవారు శ్రీ భవాని దేవి అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు బోయకుంట్ల సత్యనారాయణ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. పలు ప్రాంతాల నుండి ప్రజలు తండప తండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు చేపట్టారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిసేవలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని ఆదివారం రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మ దర్శించుకున్నారు. వీరిని సంప్రదాయం ప్రకారం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి 8 వ తరం వారసులు నొస్సం శ్రీ వెంకటాద్రి స్వామి, ఆయన సతీమణి ఉమా దేవి, వారిని ఘనంగా సన్మానించి. తీర్థ ప్రసాదలను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటాద్రి స్వామి వారి సోదరుడు దత్తాత్రేయ స్వామి వారి బావమరిది పిపిఎన్ ప్రసాద్ స్వామి ఉన్నారు.

# ఇస్కాన్ ట్రస్ట్ ఆలయ నిర్మాణ స్థలానికి సహకరించండి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల టీడీపీ కార్యాలయంలో ఆదివారం తుంగభద్ర ప్రోజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డిని,వెంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డిని తిరుపతి ఇస్కాన్ టెంపుల్ ప్రధాన అర్చకులు గోవర్ధన్ విహారి దాస్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్‌లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో ఇస్కాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన మారెడ్డి జోగిరెడ్డి, రఘునాథరెడ్డి ఈ అంశాన్ని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకువెళ్తాము అని తద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలియజేసి, పులివెందులలో ఇస్కాన్ ఆలయం నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 2న బ్రౌన్ శాస్త్రి శతజయంతి వేడుకలు

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ సాహితీవేత్త బ్రౌన్ శాస్త్రి శతజయంతి సందర్భంగా జ్ఞానమద్ది సాహితీపీఠం పురస్కారాల ప్రదానోత్సవం నవంబరు 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నగరంలోని సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో నిర్వహిస్తున్నామని పీఠం మేనేజింగ్ ట్రస్టీ జ్ఞానమది విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి వెంకట ప్రతాప ముఖ్య అతిథులుగా హాజరై పురస్కారాలు ప్రదానం చేస్తారని తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్ర శేఖర్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షతన వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, వైవీయూ ఉపకులపతి పాల్గొంటారన్నారు. జానమద్ది సాహితీపీఠం పురస్కారాలను డాక్టర్ మేడసాని మోహన్, డాక్టర్ రేవూరు అనంత పద్మనాభరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమి ఛైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణకు, గ్రంథాలయ సేవా పురస్కారాన్ని కర్ణాటక కు చెందిన మరె అంకె గౌడకు ఇస్తున్నట్లు తెలిపారు. పురస్కారం కింద రూ. 10 వేలు నగదు, శాలువతో సత్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి భాషాభిమానులు, సాహితీవేత్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

## విజయవంతంగా యంత్ర 2కె25 ముగింపు సభ



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల జేఎన్టీయూ మెకానికల్ విభాగం యందు మూడురోజుల విద్యార్థుల జాతీయ సదస్సు యంత్ర 2కె 25 ముగింపు సభను ఘనంగా నిర్వహించారు. ఈ ముగింపు సభకు ముఖ్య అతిథులుగా మేనేజర్, స్టెల్లాంటిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై, పి. శ్రీనివాస రెడ్డి గారు అర్ధరోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్, హర్ష వర్ధన్ గారు విచ్చేశారు. పులివెందుల మరియు వి. అజయ్ తేజా, అసిస్టెంట్ సెక్రటరీ గ్రేడ్ వన్, విశాఖపట్టణం పోర్ట్ అథారిటీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు హాజరయ్యారు. సభలో కళాశాల మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి, ట్రైనర్స్ సాయి నాగార్జున మరియు అబ్దుల్ ఖాదర్ గార్లు, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 500 విద్యార్థులు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో నెక్స్ట్ జనరేషన్ రోబోటిక్స్ మీద విద్యార్థులకు మూడురోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా వివిధ పోటీలలో ( పేపర్ ప్రెజెంటేషన్స్, ప్రాజెక్ట్ వర్క్స్, డాన్స్, సింగింగ్)గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

# వంక కబ్జా చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### వంకల కబ్జాలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** కడప నగరం రామాంజనేయ పురంలో 424/4సి, 425 సర్వే నెంబర్లలో గత 40 సంవత్సరాలుగా ఉన్న వంకను పూడ్చి వేసిన వ్యక్తుల మీద క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఎం కడప నగర కార్యదర్శి ఎ.రామమోహన్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు కడప నగరంలోని రామాంజనేయ పురం పిఎఫ్ క్వార్టర్స్ వద్ద ఉన్న ఆక్రమణకు గురైన వంకను సిపిఎం ప్రతినిధి బృందం నాయకులు పరిశీలించారు. గత 40 ఏండ్లుగా వస్తున్న వంకను మూసివేసి నీటిని క్రిందికి ప్రవాహం లేకుండా చేశారని ఆరోపించారు. వంకకు అడ్డంగా కట్టిన గోడను పునాదిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. వంక ప్రభుత్వ స్థలం అని, ఆ స్థలం ప్రైవేట్ వ్యక్తులకు ఎలా కట్టబెట్టారని ఆయన ప్రశ్నించారు. వంకను కొంతమంది నాయకులు యదేచ్ఛగా బరితెగించి ఆక్రమిస్తూ ఉంటే రెవెన్యూ, కార్పొరేషన్, ఇరిగేషన్ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ వంకను మూసివేయడం వల్ల సెంట్రల్ జైలు, మహిళా పాలిటెక్నిక్, అర్సీఎం చర్చి, పోలీస్ క్వార్టర్లలో ఇండ్లలోకి నీరు చేరుతుందన్నారు. ప్రభుత్వ స్థలాలన్నీ ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే పనిలో అధికార యంత్రాంగం మునిగి తేలుతున్నారని ఆయన తెలిపారు. దీన్ని బట్టి చూస్తే వంక ఆక్రమణ, ప్రభుత్వ స్థలాల కబ్జాలో రెవెన్యూ అధికారులు భాగస్వాములుగా ఉన్నట్లు కనిపిస్తోందన్నారు. పాత వంక ద్వారా సక్రమంగా నీటి ప్రవాహం కిందికి వెళ్లేలా చూడాలని, కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని రామమోహన్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం



చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ పర్యటన కార్యక్రమంలో సిపిఎం నాయకులు దస్తగిరిరెడ్డి, చంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహ, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దరికం, అస్పృశ్యతలే గుర్రం జాషువా గురువులు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయ రెడ్డి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నా జీవితం వడగాల్పు అయినా నా కవిత్వం వెన్నెల వెలుగని, పేదరికం,అస్పృశ్యతే నా గురువులని గుర్రం జాషువా చాటి చెప్పారని కర్నాటి ఆంజనేయ రెడ్డి అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో' 'కవి కోకిల' గుర్రం జాషువా 131 జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన రచనలపై సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సమరసతా స్వరం... జాతీయతా గళం కవి కోకిల గుర్రం జాషువా పుస్తకాన్ని ఆవిష్కరించారు.మొదట జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ అసమ సమాజం బాకులు కుమ్మినప్పుడు, అంటరానితనం విషాదం చిమ్మినపుడు ఎవరికైనా జాషువా గుర్తుకొస్తారని అన్నారు. అత్యున్నత పురస్కారాలు అందుకున్న జాషువాను భారత ప్రభుత్వం 'పద్మభూషణ 'బిరుదంతో సత్కరించిందన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ప్రసంగిస్తూ ఆధునిక కవుల్లో జాషువా తర్వాతే ఎవరైనా ఎన్నదగిన వారని అన్నారు.ఆయన చీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు అందుకున్నారన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన బిజెపి నాయకులు బీరంరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ నాటి సమాజంలో జాషువా ఆదర్శవంతమైన పాత్రను పోషించారని, తెలుగు సాహిత్య లోకంలో ప్రతి కవికి ఆయన జీవితం ఆదర్శమన్నారు.సభాధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ దుర్భర దారిద్ర్యం వెంటాడినప్పుడు, వేదన గుండెల్లో కుతకుత ఉడికినప్పుడు జాషువా రాసిన గబ్బిలం, పిరదౌసి కావ్యాలు జ్ఞాపకం వస్తాయని, సమాజ శ్రేయస్సుకు మూలం మానవత్వమేనని తెలిపారు.డాక్టర్ జి వి సాయి ప్రసాద్ జాషువా రాసిన గబ్బిలం, పిరదౌషి, స్వప్న కథ,ముంతాజ్ మహల్ కావ్యాల పై మాట్లాడుతూ ఈ కావ్యాల్లో దళిత సమస్యలను నినదిస్తూ, మూఢాచారాలను ఖండించారని, మానవజాతికి జ్ఞానబోధ చేసి సన్మార్గంలో నడిపించడానికి ఆయన రచనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.డాక్టర్ అనుగూరు చంద్రశేఖర్ రెడ్డి జాషువా రచించిన ముసాఫరులు, స్వయంవరం,



కాందిశీకుడు కావ్యాలను పరిచయం చేస్తూ జాషువా సర్వ మానవ సమానత్వాన్ని చాటి చెప్పారని, జాషువాలో సృజనాత్మక శక్తి దాగి ఉందని,ఆయన 36 గ్రంథాలే కాకుండా మరెన్నో ఖండ కావ్యాలు రాశారన్నారు. డాక్టర్ తవ్వా వెంకటయ్య జాషువా ఖండ కావ్యాలు, క్రీస్తు చరిత్ర, నాగార్జునసాగర్ రచనల గురించి మాట్లాడుతూ మానవీయ దృక్పదంతో జాషువా ఈ రచనలు చేశారని, హరిశ్చంద్ర నాటకంలోని పద్యాలు ఆయనకు అజరామరమైన కీర్తిని సంపాదించి పెట్టాయని, ఆయనను కళా ప్రపూర్ణ, కవితా విశారద, కవి కోకిల కవి దిగ్గజ బిరుదులతో సత్కరించారన్నారు.డాక్టర్ చింతకుంట శివారెడ్డి బాపూజీ, నేతాజీ కావ్యాల గురించి ప్రసంగిస్తూ ఆనాడు గాంధీ హత్య భారతీయులను ఎలా కృంగదీసిందో జాషువా తెలియజేశారని అన్నారు.డాక్టర్ పొదిలి నాగరాజు జాషువా స్వీయ చరిత్రను, కొత్త లోకాన్ని పరిచయం చేస్తూ స్వీయ చరిత్రలో జాషువా బాల్యం నుండి తాను ఎదుర్కొన్న ఆటుపోట్లను కళ్ళకు కట్టినట్లు వర్ణించారని తెలిపారు. కార్యక్రమంలో సాహిత్య మిత్రులు, బిజెపి కార్యకర్తలు కొత్తపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, బొమ్మన విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప - మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ..**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివోవిడాట్ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం..**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# సిసి కెమెరాలు, డ్రోన్‌లతో దసరా బందోబస్తు పర్యవేక్షణ

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: సిసి కెమెరాలు, డ్రోన్‌లతో దసరా బందోబస్తు పర్యవేక్షణ వుంటుందని ప్రొద్దుటూరు డిఎస్పీ పూతి భావన తెలిపారు. ఆదివారం ఈ విషయమై ఆమె మాట్లాడుతూ సిసి కెమెరాలు, డ్రోన్‌లతో బందోబస్తు పర్యవేక్షణ వుంటుందని, ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. ఎగ్జిబిషన్‌కు వచ్చు సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆకతాయి చేష్టల కట్టడికి శక్తి టీంల పర్యవేక్షణ వుంటుందని, అమ్మవారిశాల, శివాలయం, ఎగ్జిబిషన్ వద్ద సందర్శకుల రద్దీ క్రమబద్దీకరణ మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిసి కెమెరాల ద్వారా క్యూ లైన్ల పర్యవేక్షణ, ఆలయాల వద్ద, ఎగ్జిబిషన్ వద్ద ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా, మునిసిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారుల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్తితి వస్తే ప్రథమ చికిత్స/సిపిఆర్ చేయుటకు అందుబాటులో హెల్త్ టీములు వున్నాయన్నారు. శమీ దర్శనం రోజు ఆలయాల వద్ద నుండి అమ్మ వారు, స్వామి వార్ల ఊరేగింపు సంధర్భంగా అదనపు బందోబస్తు ఏర్పాట్లు, విజయ దశమి రోజున శమీ దర్శనం సంధర్భముగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జమ్మి చెట్ల వద్ద, స్పెషల్ పార్టీలు, రోప్ పార్టీల సహాయం తో,డ్రోన్ నిఘాతో



పర్యవేక్షణ, అమ్మ వారి తొట్టి మెరవణికి 150 మంది అదనపు సిబ్బంది తో గట్టి భద్రతా ఏర్పాట్లు వుంటాయన్నారు. రాబోవు నాలుగు రోజుల పాటు భక్తుల సందడి మరింత ఎక్కువ కానందున ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసులతో సహకరించాలని సూచించారు. అత్యవసర సమయాలలో డయల్ 100, 101, 102, 112,912100702 (ప్రొద్దుటూర్ కమాండ్, కంట్రోల్ ) నంబర్లకు కాల్ చేయాలని తెలిపారు.

# విశిష్ట సేవలకు అవార్డు అందుకున్న ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి విశిష్ట సేవలను గుర్తించి కడప జిల్లా కొల్లూరు మండలము లోని బీచువారిపల్లెకు చెందిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు స్వచ్ఛంద సేవా సంస్థల సేవలను గుర్తించి వారికి ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారని సంస్థ ఛైర్మన్ బైసాని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు కడప జిల్లా విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు నంద్యాల కు చిన్న కృష్ణారెడ్డి, పోతుల ట్రావెల్స్ అధినేత పోతుల వెంకట రామిరెడ్డి, గండికోట ప్రమీల చేతుల మీదుగా అవార్డు స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున నిర్విస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం చాలా సంతోషం అని అలాగే తమకు అందే ప్రతీ అవార్డు మాకు సహాయం చేస్తున్న వారికి సహకరిస్తున్న వారికి చెందుతాయని వివరించారు. అలాగే వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కోన ఈశ్వర్ రెడ్డి వారి ట్రస్ట్ ద్వారా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కుండా మాధవ పాల్గొన్నారు.

# ఎస్సార్ఐటీ విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాల కోసమే ఎంఓయు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: తమ విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు లభించాలనే ఉద్దేశ్యంతోనే బెంగళూరు లోని కేంబ్రిడ్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నార్త్ క్యాంపస్ వారితో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు) పై సంతకం చేయడం జరిగిందని ప్రిన్సిపల్ డాక్టర్ పాండు రంగన్ రవి తెలిపారు. ఆదివారం మండలంలోని లింగాపురంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ ఒప్పందం వలన విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర కార్యక్రమాలు, నానో టెక్నాలజీ మరియు మెటీరియల్స్ సైన్స్ లో అత్యాధునిక పరిశోధన, ఉమ్మడి డిగ్రీ కార్యక్రమాలు, వర్క్ షాపులు మరియు సాంస్కృతిక మార్పిడి చొరవలను అనుమతిస్తూ ప్రపంచ లో అవకాశాలు తమ విద్యార్థులకు లభిస్తాయని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరెస్పాండ్ వీర కళ్యాణ్ రెడ్డి ఈ ఎంఓయు పట్ల హర్షం వ్యక్త పరిచారు.

# ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చేతు మీదుగా మందార్ టిఫిన్ హౌస్ ప్రారంభం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వినాయక నగర్, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు నందు గబ్బిరెడ్డి జితేంద్ర నాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన మందార్ టిఫిన్ హౌస్ ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన టిఫిన్ హౌస్ ప్రాంగణాన్ని పరిశీలించి వినాయక నగర్, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు రెండు వైపులా దారి వుండటం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి. ఎస్.ముక్తియార్, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, తదితరులు పాల్గొన్నారు.



కడప జిల్లా బద్వేల్ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో ఏడవ రోజు దర్బార్ కాళీమాత దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



కడప జిల్లా బద్వేల్ శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో ఏడవ రోజు సంతాన లక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులు దర్శనమిచ్చారు.

# విదేశి వస్తువులు వద్దు..స్వదేశి వస్తువులు ముద్దు

కడప టౌన్, మేజర్ న్యూస్ : మన్ కి బాత్ 126 వ ఎపిసోడ్ ను బూత్ నెంబర్ 27 అక్కాయ పల్లి లో బిజెపి శ్రేణులు వీక్షించడం జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ వోకల్ ఫర్ లోకల్.. విదేశీ వస్తువులు కన్నా స్వదేశీ వస్తువులే మిన్న అని పేర్కొన్నారు.అనంతరం బీజేపీ కడప జిల్లా సెక్రెటరీ అంబానీ బాయ్, బిజెపి కడప జిల్లా ఐటీ కన్వీనర్ మోరే ప్రకాష్ రావు లు మాట్లాడుతూ ప్రధాని మోదీ మన్ కీ బాత్ ప్రసంగం స్ఫూర్తిదాయకమన్నారు. స్వదేశీ వస్తువుల వాడకం వల్ల ఇక్కడి వ్యాపారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. అంతేకాకుండా వినియోగదారులకు తక్కువ ధరకే వస్తువులు లభిస్తాయని తెలిపారు.

# విశ్వ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం

**విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు**

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమం మరింత ఉధ్రుతం చేస్తామని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు పేర్కొన్నారు. బ్రహ్మంగారిమఠంలోని శ్రీ విరాట్ విశ్వకర్మ భవన్ లో ఆదివారం రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలపై ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని, అయినా పాలకులు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. తెలంగాణ అడిషనల్ పోలీస్ కమిషనర్ కె. కిరణ్ కుమార్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఐకమత్యంతో ముందుకు సాగితే రాజ్యాధికారంలో తమ వాటా సాధ్యమని తెలిపారు. ఏపీ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘం లీగల్ సెల్ చైర్మన్ పేరుసోముల గురుప్రసాద్ ఆచారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు గానీ. కొత్తగా బద్వేలు జిల్లా ఏర్పడితే దానికి గానీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జిల్లాగా పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు జవ్వాది కూర్మాచార్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల జనాభా కలిగిన విశ్వబ్రాహ్మణులకు ప్రతి ఎన్నికల్లో ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీ సీట్లను అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఇ. వెంకటాచారి మాట్లాడుతూ తిరుమలలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం, వసతి గృహం నిర్మాణం కోసం టీటీడీ ద్వారా ఎకరం భూమి కేటాయించాలని కోరారు. విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహాచారి మాట్లాడుతూ మంగళసూత్రం తయారీ హక్కుదారులుగా విశ్వబ్రాహ్మణ, స్వర్ణకారులకు వీలు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలని కోరారు. విశ్వబ్రాహ్మణ సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ దార్ల పాపయ్య ఆచారి మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులకు ధామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని తెలిపారు. విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు అంగలకుదిటి సుశీల మాట్లాడు తూ సామాజిక కుల గణనలో కమ్మరి, కంచరి, వడ్రంగి, శిలాశిల్పులు, స్వర్ణకారులు అని విభజించకుండా



విశ్వబ్రాహ్మణ జాతి మొత్తాన్ని విశ్వబ్రాహ్మణులు లేక విశ్వకర్మలుగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు తాళభద్ర వాసవి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతిలో విశ్వమానవ కల్యాణ కారకులైన శ్రీ విశ్వకర్మ భగవాన్, గాయత్రీమాత, బ్రహ్మంగారి ఆలయాల నిర్మాణం, విశ్వకర్మ నాలెడ్జ్, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు, బ్రహ్మంగారి ప్రభోదాలు, ప్రచార కార్యక్రమాల నిర్వహణ కోసం 10 ఎకరాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు నాగార్జున మాట్లాడుతూ అన్యాక్రాంతమైన విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రాలు, స్మశాన వాటికలు. దేవాలయ భూములు. సత్రాలను తిరిగి తమకు అప్పగించాలని కోరారు. ప్రముఖ వ్యాపారవేత్త తుంపాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ చేతివృత్తి దారులందరికీ విశ్వకర్మీయ కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితులు కల్పించాలని కోరారు. మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి లక్కోజు సుజాత మాట్లాడుతూ వడ్రంగి పని చేయు వారికి 5 హెచ్ పీ మోటారు కరెంట్ వినియోగం కోసం రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి వినుకొండ సుబ్బారావు మాట్లాడుతూ 45 ఏళ్లు నిండిన పంచవృత్తుల వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాస ఆచారి, దశరథ ఆచారి, రంగాచారి, అప్పలస్వామి, శేషగిరి రావు, కోడూరు శేషబ్రహ్మ ఆచారి, చిలకపాటి మధుబాబు, మోడపల్లె నాగు, రామకృష్ణ ఆచారి, తిరువల్లూరు పద్మావతి, తాళాబత్తుల సాయి, తునికిపాటి శివ, వసంతవాడ ఫణీంద్ర కుమార్, ఎం. వీరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర స్థాయి, రాష్ట్రం లోని అన్ని జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# ఎగువ తంబళ్లపల్లె లో స్మార్ట్ ఈ-రేషన్ కార్డు పంపిణీ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు లోని ఎగువ తంబళ్లపల్లె రేషన్ షాప్ నెంబర్ 5 రేషన్ షాపులో స్మార్ట్ ఈ-రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా ఆదివారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయకట్టు ప్రెసిడెంట్ గంగసాని వెంకట రెడ్డి పల్లె ఉమా మహేశ్వర్ రెడ్డి, దాదాహయత్, బారెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ బడింది, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం నాయకులు పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ ఈ-రేషన్ కార్డులు అందజేయడం జరిగింది. ఆయకట్టు ప్రెసిడెంట్ గంగసాని వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ కార్డుల ద్వారా రేషన్ సరఫరాలో పారదర్శకత పెరగడమే కాకుండా, అక్రమా లకు తావు లేకుండా ప్రజలకు న్యాయమైన మోతాదులో నాణ్యమైన సరుకులు అందుతాయని పేర్కొన్నారు. టిడిపి నాయకులు పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్మార్ట్ కార్డ్ విధానం అమలుకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు, కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రజానుకూల చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు అన్నారు, అంతేకాకుండా రేషన్ షాపుల్లో ప్రభుత్వం అందించే సరుకులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు, ఇలాంటి ఈ స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులకు అందించడం వల్ల ఎక్కడ అవకతవకలు జరగకుండా కట్టడి చేయడం జరుగుతుందని తెలిపారు, ఈ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నందిగారి వెంకటసుబ్బారెడ్డి మాజీ సర్పంచి మహబూబాషా దాదా హయత్ మలిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి బా రెడ్డి నారాయణరెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ బోయిళ్ళ రాజు వెంబడి కిరణ్ టిడిపి నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు,

# డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన వైసీపీ నేతలు



**కడప - మేజర్ న్యూస్ :** అన్యాయానికి గురవుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం ఆ పార్టీ రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను కడప నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా, ఇంచార్జ్ మేయర్ ముంతాజ్ బేగం ఆవిష్కరించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొదట తమిళనాడు మృతులకు వైసీపీ నేతలు సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి మోసం చెయ్యడం జరిగిందని విమర్శించారు. వైసీపీ నేతలు, కార్యకర్తలపై దొంగ కేసులు అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్ గా వున్న వారిని సైతం కేసులు పెట్టారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. కడపలో కూడా కేసులు నమోదు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాకా సురేష్, బాలస్వామి రెడ్డి, మహమ్మద్ షఫీ, శ్రీరంజన్ రెడ్డి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి, నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్ఇలియాజ్, ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సౌత్ జోన్ అధ్యక్షులు ఐస్ క్రీమ్ రవి, వెస్ట్ జోన్ అధ్యక్షులు నాగమల్లారెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు టి.పి.వెంకట సుబ్బమ్మ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మహిళ నగర అధ్యక్షురాలు బండి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీ కార్యకర్తల కోసమే డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరన

## రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురాం రెడ్డి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు కడప రోడ్డులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను ప్రారంభించడ మైనదని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయి వరకు మరింత విస్తరించడం, అభివృద్ధి చేయడంతో పాటు కార్యకర్తలకు భరోసా, ధైర్యాన్ని ఇచ్చేందుకు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ప్రారంభించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వైసీపీ కార్యకర్తలు నాయకుల పై అక్రమ కేసులు బనాయించి శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేసే కార్యక్రమాలు జరుగుతున్నాయని అందులో భాగంగా శెట్టిపల్లెలో బూత్ నడిపాడనే చిన్న కారణంతో నేట్లపల్లి శివరామను రెండు నెలలు జైల్లో పెట్టారన్నారు. అలాగే ఇడమడక వద్ద ప్రధాన రహదారికి 30 అడుగుల దూరంలో ఉన్న డాబాను కూలగొట్టారన్నారు. తర్వాత చాగలమర్రిలోని ఓ హోటల్ లో ఇద్దరు వ్యక్తుల మధ్య పార్టీల గురించి విమర్శించుకున్నందుకు అనవసరంగా హత్యాయత్నం కేసు పెట్టి జైలుకు పంపారన్నారు. ముందు కేసులో బెయిల్ సెక్షన్ లు ఉంటే.. తర్వాత కత్తితో చంపాడనికి వచ్చాడు అని కేసు నమోదు చేసి అక్రమంగా జైలుకు పంపారు. తప్పు చేసిన కార్యకర్తలు అధికారుల మీద నూటికి నూరు శాతం మా ప్రభుత్వం వచ్చిన తరువాత రెండంతలు గుణపాఠం నేర్పుతామని, అన్యాయంగా అక్రమంగా కేసులు పెట్టిన వారిని, పెట్టించిన వారిని 2029లో వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు తెలుగుదేశం పార్టీ నేతకు, ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే కేసీ కెనాల్ మీద ఉన్న వాటిని తొలగించాలని కెనాల్ మీదే వాటర్ ప్లాంట్లు ఇల్లులు కట్టుకున్నవారిని కూల్చాలని సవాల్ విసిరారు. మైదుకూరు ఎమ్మెల్యే పాలిటెక్నిక్ కళాశాల గురించి అసెంబ్లీలో మాట్లాడిన విధానం చూస్తుంటే జాలేసిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు 5ఎకరాముల భూమిని కేటాయించడామే కాకుండా, భవన నిర్మాణం కోసం 34.97 కోట్ల రూపాయల నాబార్డు నిధులను మంజూరు చేపించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చి 16నెలలైన భవన నిర్మాణమునకు ఎందుకు టెండర్లు పిలవలేదని ప్రశ్నించారు. అలాగే 18వ వార్డులో ఎకరం స్థలంలో బాలికల కోసం నిర్మింప తలపెట్టిన భవనము దాదాపు 70 శాతం పూర్తయిందని మిగిలినది పూర్తి చేయకుండా ఈ ప్రభుత్వం ఆపిందన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు కె. సి.లింగన్న,మైదుకూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మూలే భరత్ కుమార్ రెడ్డి, షరీఫ్, మాధవ స్వామి మాజీ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు, కో ఆప్షన్ నెంబర్ మరియు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎం ఆర్ ఫ్ సుబ్బయ్య, జెడ్పిటిసి ఏ వి సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ రఘురామి రెడ్డి, మండల కన్వీనర్ నరసింహ రెడ్డి, మాజీ సిండికేట్ బ్యాంక్ చైర్మన్ మూలే సుధాకర్ రెడ్డి,, కాజీపేట నాయకుడు రాఘవరెడ్డి తదితర వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# కడపలో పవన్ అభిమానుల విజయోత్సవ సంబరాలు



**కడప టౌన్, మేజర్ న్యూస్:** జనసేన సీనియర్ నాయకులు తుంగా రమణయ్య,అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు పంద్రా రంజిత్ కుమార్ ల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ అభిమానులు ఆదివారం నగరంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఓజీ బ్లాక్ బస్టర్ కావడంతో పవర్ స్టార్ అభిమానులు తగ్గేదే లేదంటున్నారు. ఓజీ చిత్రం రిలీజ్ నుంచి ప్రతి రోజు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. సినిమా సూపర్ డూపర్ హిట్ సందర్భంగా కడప నగరంలోని పలు థియేటర్ లలో పనిచేస్తున్న కార్మికులకు పంద్రా రంజిత్, గోగు లక్ష్మీ భరత్ లు బట్టలు పంపిణి చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓజీ బ్లాక్ బస్టర్ అయ్యిందని, సినీ చరిత్ర లో తిరుగులేని స్టార్ పవర్ స్టార్ అని కొనియాడారు. బాక్స్ ఆఫీస్ రికార్డులు బద్దలు చేయాలంటే కేవలం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన జనసేన నాయకులు తుంగా రమణయ్య,జీవి రమణ, ప్రముఖ బిల్డర్ గురు శేఖర్,ప్రముఖ జర్నలిస్ట్ ఉప్పు శ్రీకాంత్ ల చేతుల మీదుగా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ నరసింహ, రమేష్ థియేటర్ ఓనర్ సుబ్బయ్య, విశ్వ నాథ్ రెడ్డి అప్సర థియేటర్ ఓనర్ రాము, జనసేన, పవన్ కళ్యాణ్ అభిమానులు నాగరాజు, శేషు, బాలు నాయక్, సుధీర్ నాయక్, రవి, సిద్దార్థ్, తేజ, అబ్బన్న గారి రాజగోపాల్, పలువురు అభిమానులు, థియేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమత విద్వేషాలు లేని కళారాజ్యం కోసం కలలుగన్న ఆశావాది, సమతావాది, మానవతావాది జాషువా అని ప్రశంసించారు. గుర్రం జాషువా గారు 1895 సెప్టెంబర్ 28వ తేదీన గుంటూరు జిల్లా వినుకొండలో వీరయ్య,లింగమాంబ దంపతులకు జన్మించారని,కులం వల్ల బడిలో వేదిక ఎక్కి పద్యాలు చదివే అవకాశం లేకపోయినా, ప్రాథమికోపాధ్యాయునిగా ఉద్యోగం ప్రారంభించి బురదలో పుట్టిన కమలంలా వికసించి తెలుగు సాహిత్య చరిత్రలో తనకంటూ ఒక స్థానాన్ని పొందడంతో పాటు, శాసనమండలి సభ్యులుగా సైతం పనిచేసి పేరు ప్రసిద్ధులు పొందారన్నారు. తన కవితా నైపుణ్యంతో ప్రజల నాలుకల మీద మాత్రమే కాక హృదయాలలో కూడా సజీవ ముద్ర వేసుకున్నాడన్నారు. సమాజంలో అసమానతలు కలిగినప్పుడు, అంటరానితనం విషం చిమ్మినప్పుడు,దుర్భర దారిద్ర్య పరిస్థితులు ఎదురైనప్పుడు జాషువా కవిత్వం జాగరూకత కల్పిస్తుందన్నారు. రాజకీయ పబ్బం కోసం ప్రజల మధ్య చీలికలు తెచ్చి కుల,మతాల అడ్డు గోడల విషం చిమ్మితే అణగారిన వర్గాల కన్నీటి బిందువులే పిడుగులై అధికార దాహాన్ని కాల్చివేస్తాయని జాషువా ఆనాడే తెలిపారన్నారు. ఎవరు ఏమన్నా తనకు తిరుగులేదని, విశ్వ నరుడుని తానని ప్రకటించుకున్నాడన్నారు. ధర్మానికి పిరికితనము, సత్య వాక్యమునకు చావు లేదని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పడం జాషువా కే చెల్లుతుందన్నారు. దేశ సంపదను పేదవారికి కాకుండా ఉన్న వాళ్లకే దోచిపెట్టడమేమిటని ప్రశ్నించిన హేతువాది జాషువా బొమ్మల పెళ్లిళ్లకు పెట్టే ఖర్చులో కొంతైనా పేదవారి ఆకలిని తీర్చడానికి ఉపయోగించాలని తెలిపారన్నారు. జాషువా రాసిన స్మశాన వాటిక కావ్యం ద్వారా మానవులంతా ఒకటే అనే తత్వాన్ని బోధించడమే కాకుండా తెలివికి కలిమి లేములతో సంబంధం లేదని, ప్రతిభను కుల మతాల తక్కెడలో తూచరాదని విశ్వసించడన్నారు. జాషువా గారి రచనల సారాంశాన్ని అవగతం చేసుకొని నేటి సమాజాభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.